




దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 188 ఆదివారం 13-07-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


## రాజకీయ న్యాయానికి భరోసా!

**అట్టడుగున ఉన్న వ్యక్తికీ న్యాయం జరగాలి.. రాజ్యాంగ సవరణలకు అంబేద్కర్ మద్దతుంది**

**సవరణలతోనే సామాజిక, ఆర్థిక న్యాయం సాధ్యం**

**అంబేద్కర్ మాటల్లోంచే ఆర్టికల్ 32కు ఊపిరి**

**ఇప్పుడు రాజ్యాంగానికి రక్షణ కవచం అదే**

**రాజ్యాంగ రచనే ఒక రక్తపాత రహిత విప్లవం**

**భావితరాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించారు**

**భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్**

**రాజ్యాంగ రచనలో అంబేద్కర్ పాత్రపై ప్రసంగం**

**నిజాం రాజ్య చీఫ్ జస్టిస్ పదవిని అంబేద్కర్ కాదనుకున్నారు: సుప్రీం జడ్జి జస్టిస్ శ్రీనరసింహ**



**హైదరాబాద్ సిటీ, జూలై 12:** ప్రజాస్వామ్య ప్రక్రియలో దేశంలో అట్టడుగున ఉన్న వ్యక్తికి కూడా న్యాయం జరుగుతుందనే భరోసా కల్పించాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పిలుపునిచ్చారు. దీన్నే ఆయన రాజకీయ న్యాయం(పొలిటికల్ జస్టిస)గా అభివర్ణించారు. ఆర్థిక, సామాజిక న్యాయాలతో పాటుగా 'రాజకీయ న్యాయం' జరిగేట్లు చూడాలన్న లక్ష్యానికి అందరూ కట్టుబడి ఉండేందుకు ప్రయత్నించాలని కోరారు. భవిష్యత్తు అవసరాల రీత్యా రాజ్యాంగాన్ని సవరించడాన్ని అంబేద్కర్ స్వాగతించారని, మనం కూడా అదే స్ఫూర్తితో పని చేయాలని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో "భారత రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ పాత్ర" అంశంపై జరిగిన సదస్సులో ప్రధాన న్యాయమూర్తి పాల్గొని, ప్రసంగించారు. ఈ అంశం తన మనసుకు నచ్చినదని, దీనిపై ఇప్పటికే దేశదేశాల్లో మాట్లాడానని చెప్పారు. రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర వెలకట్టలేనిదని, ప్రపంచవ్యాప్తంగా ఆయన గొప్పదనాన్ని గుర్తించారని అన్నారు. అంబేద్కర్‌కు 1953లో డీలిట్ ఇచ్చిన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రసంగించే అవకాశం రావడాన్ని గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. రాజ్యాంగ రచన సమయంలో అంబేద్కర్ ఆలోచనా సరళిని విశ్లేషిస్తూ, అతి సమైక్య, అతి కేంద్రీకృత రాజ్యాంగాన్ని అంబేద్కర్ వ్యతిరేకించారని జస్టిస్ గవాయ్ అన్నారు. మొదటి రాజ్యాంగ సభ సమావేశంలో రాజ్యాంగ లక్ష్యాలు, తీర్మానాలు ఎలా ఉండాలనే అంశమై అంబేద్కర్ మాట్లాడినపుడు అందరూ ముగ్ధులయ్యారని తెలిపారు. అందరూ హక్కుల గురించే మాట్లాడుతున్నారని, వాటిని చేర్చాక ఎలా కాపాడుకోవాలో ఎవరూ మాట్లాడరేంటని ప్రశ్నించారని తెలిపారు. ఆయన మాటల్లోంచే రైట్ టు కాన్స్టిట్యూషనల్ రెమెడీస(ఆర్టికల్ 32) వచ్చిందని చెప్పారు. ఈ ఆర్టికల్ రాజ్యాంగానికి ఆత్మలా, రక్షణ కవచంలా పని చేస్తోందని అన్నారు. పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లితే నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించే వెసులుబాటు కలిగిందని చెప్పారు. రాజ్యాంగ రచన ఒక రక్తపాత రహిత విప్లవమని కొనియాడారు. కాలానుగుణంగా సవాళ్లను అధిగమించడానికి రాజ్యాంగ సవరణలు చేయడం ద్వారా ఆర్థిక, సామాజిక న్యాయాన్ని సాధించవచ్చని జస్టిస్ గవాయ్ అన్నారు. రాజకీయ మార్గంలో సోషలిస్ట్ సిద్ధాంతంతో రాజ్యాంగ నిర్మాణం జరిగినప్పటికీ నాటి తీర్మానాలలో సామాజిక, ఆర్థిక సమానత్వానికి సంబంధించిన అంశాలు తక్కువగానే ఉన్నాయని తెలిపారు. రాజ్యాంగ సభకు అంబేద్కర్ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం దేశ విభజన తర్వాత తూర్పు పాకిస్థాన్‌లో ఉందని తెలిపారు. ఆయన రాజ్యాంగ సభలో అడుగు పెట్టే నాటికి రాజ్యాంగ రచన కమిటీలో సభ్యునిగా ఉంటాననే సంగతి కూడా తెలియదన్నారు.

### వికసిత్ తెలంగాణ బీజేపీకే సాధ్యం

- ప్రజా చైతన్యంలో న్యాయవాదుల పాత్ర కీలకం
- బీజేపీ మద్దతు లేకుంటే రాష్ట్ర ఏర్పాటు అసాధ్యం
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు



**హైదరాబాద్, జూలై 12:**
తెలంగాణను వికసిత రాష్ట్రంగా మార్చడం కేవలం బీజేపీతోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు స్పష్టం చేశారు. ప్రజావ్యతిరేక విధానాలను ఎదుర్కొని ధర్మ యుద్ధం చేయాల్సిన సమయం వచ్చిందని, ఇందులో న్యాయవాదులు క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఉద్యమాల్లో న్యాయవాదులు ఎప్పుడూ ముందుంటారని, ప్రజల్లో మళ్లీ చైతన్యం తీసుకురావడానికి వారి పాత్ర కీలకమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని, ఇలాంటి సర్కారును గద్దె దించాలంటే న్యాయవాదులు పెద్దసంఖ్యలో బీజేపీలో చేరాలని పిలుపునిచ్చారు.

### సినిమా ఇండస్ట్రీలో తీవ్ర విషాదం..

**ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు కన్నుమూత**



**హైదరాబాద్, జూలై 12:**
తెలుగు సినిమా ఇండస్ట్రీలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు (83) కన్నుమూశారు. గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్య, వృద్ధాప్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఆయన పరిస్థితి విషమించి ఆదివారం తెల్లవారు జామున తుది శ్వాస విడిచారు. నాలుగుదశాబ్దాల సినీ ప్రయాణంలో ఎన్నో విలక్షణ పాత్రలను పోషించిన కోట శ్రీనివాసరావు 750కు పైగా చిత్రాల్లో నటించారు. కోటా మృతితో తెలుగు సినీ పరిశ్రమ తీవ్ర దిగ్భ్రాంతిలో మునిగిపోయింది. అనేక మంది నటీనటులు ఆయన మృతికి విచారం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి తమ సంతాపం తెలియజేస్తున్నారు.

## రేవంత్‌రెడ్డీ.. దమ్ముంటే అసెంబ్లీ పెట్టు

**మోటార్లు ఆన్ చేస్తే అన్ని రిజర్వాయర్లు నింపొచ్చు:హరీశ్**

**సిద్దిపేట, జూలై 12:** 'మోటార్లు ఆన్ చేస్తే వారం రోజుల్లో రంగనాయక సాగర్ నిండిపోతుంది. అలా అన్ని రిజర్వాయర్లు నింపొచ్చు. ఈసారి వర్షాలు పడతలేదు. దీంతో పత్తి చేనులు ఎండిపోయే పరిస్థితి ఉంది. రేవంత్‌రెడ్డి ఏమో మోటర్లు ఆన్ చేయకుండా రాజకీయాలు చేస్తున్నడు' అని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. 'రేవంత్ రెడ్డీ.. దమ్ము, సత్తా ఉంటే అసెంబ్లీ పెట్టు. నువ్వేం చేసావో, మేమేం చేసామో ఎంతసేపైనా మాట్లాడుకుందాం. కానీ అసెంబ్లీ పెట్టే దమ్ముందా నీకు?' అని ధ్వజమెత్తారు. సిద్దిపేటలో లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను హరీశ్‌రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'మహారాష్ట్రలో వర్షాలు పడుతుంటే, గోదావరి నుంచి 8 లక్షల క్యూసెక్కుల నీళ్లు పోతున్నయి. అంటే రోజుకు 80 టీఎంసీల నీళ్లు పోతున్నయి. కళ్ల ముందు నీళ్లు పోతున్నా రేవంత్ రెడ్డి రైతులకు మాత్రం నీళ్లు ఇస్తలేడు. కేవలం స్విచ్ ఒత్తితే నీళ్లు వస్తాయి. నువ్వు ఇస్తావా, లేకపోతే మేము రైతులతో కలిసి స్విచ్ వేయాలా' అని ప్రశ్నించారు. కాళేశ్వరం కూలిపోయిందని కాంగ్రెస్ ప్రచారం చేస్తున్నదని, మేడిగడ్డ కూలితే బ్రిడ్జి పైన లారీలు, వాహనాలు ఎలా నడుస్తున్నాయని ప్రశ్నించారు. కేసీఆర్‌పైన, మాపైన కోసం ఉంటే కేసులు పెట్టుకో కానీ, రైతులు ఏంచేశారు? కాళేశ్వరం ఏం చేసిందని? అని ప్రశ్నించారు. నదీ జలాల సద్వినియోగానికి కేసీఆర్ చిత్తశుద్ధితో చేసిన కృషికి సీతారామ ప్రాజెక్టే ఓ



సజీవ సాక్ష్యమని హరీశ్ రావు అన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను ఆన్ చేసినట్లే, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి కూడా మోటర్లు ఆన్ చేసి సాగు నీటి కోసం ఎదురుచూస్తున్న రైతాంగాన్ని ఆదుకోవాలని ఓ ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### ఉపాధి కల్పనకు కట్టుబడి ఉన్నాం

**రోజ్‌గార్ మేళాలో 51వేల మందికి ఉద్యోగ పత్రాలు**



న్యూఢిల్లీ, జూలై 12: ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉపాధి కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత 11ఏళ్లలో దేశం అన్నిరంగాల్లో పురోగతి సాధించిందని ప్రధాని మోదీ అన్నారు. రోజ్‌గార్ మేళాలో భాగంగా.. ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో ఎంపికైన 51వేల మందికి శనివారం ప్రధాని వర్చువల్‌గా ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ప్రసంగించిన మోదీ.. ప్రైవేట్ రంగంలో మొదటిసారి ఉద్యోగం పొందినవారికి మొదటి నెల జీతానికి తోడ్పాటుగా.. రూ.15 వేలు ప్రోత్సాహకంగా అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని మోదీ చెప్పారు. ఇందుకోసం ఉద్యోగుల ప్రోత్సాహక పథకం కింద బడ్జెట్‌లో లక్ష కోట్లు కేటాయించామన్నారు. రోజ్‌గార్ మేళా ద్వారా ఇప్పటివరకు 10 లక్షల నియామక పత్రాలు పంపిణీ చేశామని ప్రధాని తెలిపారు.

### రోజ్‌గార్ మేళాలో 114 మందికి నియామక పత్రాలు



**హైదరాబాద్, జూలై 12**
రోజ్‌గార్ మేళా సందర్భంగా శనివారం సికింద్రాబాద్ బోయిగూడ రైల్ కళారంగ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వ శాఖలకు నూతనంగా ఎంపికైన 114 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు ప్రదానం చేశారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని సికింద్రాబాద్, గుంతకల్లు, గుంటూరులతో పాటు జాతీయ స్థాయిలో 47 ప్రదేశాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 16వ రోజ్‌గార్ మేళాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ శాఖలకు ఎంపికైన సుమారు 51 వేల మందికి పైగా ఉద్యోగులకు నియామక పత్రాలు పంపిణీ చేశారు.

## భూ,ఆర్ధికనేర గాళ్ళు, చెరువుషికాలు”

### చెరబట్టి నోళ్ళకే ప్రధాన పార్టీల ప్రియారిటి

**కమిట్మెంట్, సామాజిక బాధ్యత ఉన్న నాయకులకే ప్రాధాన్యత ఉండాలని**

**రెండు జాతీయ పార్టీల శ్రేణులు జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు**

**ఆర్థికనేరగాళ్ళు అసైన్డ్ ల్యాండ్ చెరువుషికాల మాయగాళ్ళు ఇసుక, మట్టి మైనింగ్, లిక్కర్ మాఫియానేర చరిత్రలు ఉన్నోళ్లను రెండు ప్రధాన పార్టీలు దూరం పెట్టాలి..**





“మానుకోట జిల్లా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో పోరాటం, తెగువ, త్యాగాలు చేసి ప్రత్యేకతను సంతరించుకున్నది, అనేవిషయం తీసిపోనిది అంతే సమానంగా గత బిఆర్ యెస్ పాలన లో ప్రభత్వ భూముల విధ్వంసం భూకబ్జాలు, అవినీతి దోపిడీ, అడ్డగోలు నాయకులకు అడ్డాగా మారింది అనే ప్రచారం, ఆరోపణలు కూడా బలంగానే ఉన్నాయి, పోలీసు, రెవెన్యూ,వ్యవస్థలను నిర్వీర్యం చేసి మొత్తం భూ రికార్డులు మార్చేసి, బై నెంబర్లతో బురిడీ కొట్టించి, జిల్లా మొత్తం వేల కోట్ల ఆర్థిక నేరాలమయం అయ్యింది అనే నగ్నసత్యం జిల్లా ప్రజల్లోను రాష్ట్రం లోను బలమైన ఆరోపణలు విమర్శలు కొనసాగుతున్నాయి, ఇటీవల ప్రభుత్వ ఇన్వెస్టిగేషన్లోనూ తేట తెల్లం అయినట్లు కూడా తెలుస్తోంది, ఆ పరిస్థితి నుండి మానుకోట జిల్లా రాజకీయ ముఖంచిత్రం లో మౌలికమైన మార్పు రావాలంటే రెండు జాతీయ పార్టీల్లోనూ కమిట్మెంట్ ఉన్న నూతన నాయకత్వానికి అవకాశాలు ఇవ్వాలని ఆ పార్టీల్లోని పునాదిశ్రేణులు కోరుకుంటున్నాయి”

మిగతా 5లో...





# నెరవేరిన మారుమూల ప్రాంత ప్రజల చిరకాల వాంఛ

## బస్సు సర్వీస్ ప్రారంబించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.




**తొలి సమయం, ఇల్లందు.జూలై, 12.**
ఇల్లందు నుండి సర్వే తండా వరకు ఎమ్మెల్యే ప్రయానికులందరితో కలిసి బస్సు ప్రయాణం .ఎమ్మెల్యే కోరం బస్సు సర్వీస్ కల్పించడంతో ఏజెన్సీ ప్రాంత ప్రజలు హర్షాతి రేఖాలు. మారుమూల ప్రాంతప్రజల కోరిక మేరకు ఇల్లందు నుండి బోయితండా గ్రామ పంచాయితి(సర్వేతండా గ్రామం) వరకు టిజి ఆర్ టి సి బస్సు సర్వీస్ ఇల్లందు డిఫో నందు ప్రారంభించి,ఇల్లందు నుండి ప్రయానికుల ందరితో కలిసి సర్వేతండా వరకు బస్సు ప్రయాణం చేసి సర్వేతండా గ్రామంలో జరిగిన ప్రారంబోత్సవ సభలో ముఖ్య అతిధి గా పాల్గోన్న ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య .వారి వెంట పాల్గోన్న ఇల్లందు మార్కెట్ చైర్మెన్ బానోత్ రాంబాబు , ఇల్లందు ఆర్టీసి అధికారులు, ఇల్లందు మండలం మాజీ ఎంపిపి,వైస్ ఎంపిపి చీమల నాగరత్నంజానీ, మండల రాము,మండల రాము,ఇల్లందు మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు,డిసిసిబి డైరెక్టర్ జనగం కొటేశ్వరావు,టౌన్ నాయకులు మాడుగుల సాంబమూర్తి,బోళ్ళ సూర్యం,చిల్లా శ్రీనివాసరావ,జాఫర్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అరెం కిరణ్, నాయకులు కిన్నెర నర్సయ్య,మాజీ ఎంపిటిసి క్రిష్ణ ప్రసాద్,చెన్నూరి క్రిష్ణ,చెన్నూరి శ్రీను,తాటి భిక్షం,దండుగుల శివ,బండి ఆనంద్,బానోత్ శారద,పాయం స్వాతి,కల్తీ పద్మ,మంకిడి క్రిష్ణ,సంపత్,పొడుగు సంపత్, బానోత్ భాను చందర్,బానోత్ రమేష్,బానోత్ జగధీష్,గంగావత్ పిక్లా,గంగావత్ పట్టి తదితరులు పాల్గోన్నారు.

# వేంకటేశ్వర స్వామి దేవస్థానం

## తొర్రూరు వికాస తరంగిణి శాఖ




తొలి సమయం తొర్రూరు జులై 12
తొర్రూరు వికాస తరంగిణి నిర్వహణలో శాశ్వత శనివార ఉపహార ప్రసాద కైంకర్య సేవ"లో భాగంగ పూర్వపు లయన్స్ గవర్నర్ ప్రముఖ వైద్యులు డాక్టర్ కొండపల్లి సుధాకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ తోరూర్ ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ ఎస్ రామ నరసయ్య గారు సెక్రటరీ ముదుపు రవీందర్ రెడ్డి కోశాధికారి లయన్ వ జినపల్లి శ్రీనివాస్ సహకారంతో భక్తులకు ప్రసాద వితరణ జరిగినది డాక్టర్ సుధాకర్ రెడ్డి గోత్రనామాలతో ఆలయ అర్చకులు అర్చన చేసే ఆశీర్వచనం తెలియజేశారు వీరికి ఈ సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయకమిటీ పక్షాన శతమానం భవతి ఒక పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని స్వామివారి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాం ఇందులో పాల్గొన్న వికాస తరంగణి సభ్యులు, భక్తులు లయన్స్ క్లబ్ ఆఫ్ తోరూర్ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్న దృశ్యాలు తదుపరి తీర్థ ప్రసాదములు ఉపాహార ప్రసాదములు తీసుకొని శ్రీవారి కృపకు పాత్రులయ్యారు

# నైపుణ్య శిక్షణల ద్వారా మహిళలు

## ఆత్మస్థైర్యంతో ఆర్థిక స్వాలంబన సాధించవచ్చు

### చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి




**తొలి సమయం తొర్రూరు జూలై 12**
తొర్రూరు ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ వరంగల్ వారి సహకారంతో శ్రీవాణి ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో 45 రోజుల బ్యూటిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ నాగవాణి మాట్లాడుతూ సమాజంలో పిల్లలు అభివృద్ధికి కుటుంబ పోషణకు కేవలం మగవారి సంపాదన మీదనే ఆధారపడకుండా ఆడవాళ్లు సమాజంలో ఒక మంచి వ్యాపారవేత్తలుగా అభివృద్ధి సాధించడానికి తద్వారా కుటుంబ పోషణ ,పిల్లల సంరక్షణ లో ముందు ఉండడానికి మరి ముఖ్యంగా ఇటువంటి నైపుణ్య శిక్షణలు వారిని సమాజంలో ఆత్మస్థైర్యంతో జీవించడానికి ఎంతగానో దోహదపడతాయని సూచించారు మరియు ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ మాట్లాడుతూ ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ మహిళలు మరియు బాలల సంక్షేమం కొరకు పనిచేస్తుందని బాల్య వివాహాలు బాలల అక్రమ రవాణా బాలల పైన లైంగిక దాడులు నిరోధించడంలో భాగంగా మహిళలకు ఉపాధి మార్గాలను ఏర్పరచడానికి ఈ యొక్క శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని ఈ యొక్క శిక్షణ పొందిన మహిళలు సమాజంలో పిల్లల పైట్ల మహిళల పట్ల జరుగుతున్న ఆకృత్యాలను ఎదిరించుటకు ఆత్మస్థైర్యంతోటి ముందుకు సాగాలని అంతేగాక దీనికి సంబంధించిన ఉపాధి మార్గాలను ఎంచుకొని జీవించాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో నందు ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్, నలంద స్కూల్ ప్రిన్సిపాల్ రవిందర్ ఏడవ వార్డు పెద్దలు వెంకన్న మరియు ట్రైనర్స్ శివలక్ష్మి ప్రీతి తదితరులతోపాటు శిక్షణ పూర్తి చేసుకున్న 40 మంది మహిళలు పాల్గొన్నారు

# సిఐటియు జిల్లా మహాసభ ఏర్పాట్లను

## పరిశీలించిన ఎండి జబ్బార్, అధ్యక్షులు జి బాలయ్య



**తొలి సమయం పెబ్బేరు**
పెబ్బేర్ పట్టణ కేంద్రంలో సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ (%జ×ఖ%) వనపర్తి జిల్లా 4వ మహాసభలు పెబ్బేరు పట్టణంలో జూలై 14,15 తేదీలలో సహారా ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరుగుతుంది. 14వ తేదీన భారీ ర్యాలీ, బహిరంగ సభ ఉంటుంది, ఈ సభకు సిఐటియు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి, జిల్లాలో సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు, స్కీమ్ వర్కర్స్ వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు ఎండి జబ్బార్, ఆహ్వాన సంఘం అధ్యక్షులు జి బాలయ్య,జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి, ఆవాజ్ జిల్లా కార్యదర్శి పెద్ద కాజా, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులురమేష్, రైతు సంఘం నాయకులు భాస్కర్, ఆహ్వాన సంఘం నాయకులు వీరస్వామి వారు పిలుపునిచ్చారు. 14, 15వ తేదీలో జరగబోయే బహిరంగ సభ, ప్రతినిధుల సభ హాలును ఆహ్వాన సంఘం నాయకులు పరిశీలించడం జరిగింది.

# ట్రాక్టర్లు కేజ్ వీల్స్‌తో రోడ్లపైకి వస్తే కఠిన చర్యలు

## పెబ్బేరు ఎస్ఐ యుగేందర్ రెడ్డి

తొలి సమయం పెబ్బేర్



ట్రాక్టర్ డ్రైవర్లు కేజ్ వీల్స్ తో రోడ్లపైకి వస్తే జరిమానా విధించి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ యుగంధర్ రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ట్రాక్టర్లను కేజ్ వీల్స్ తో బీటీ రోడ్లు,సీసీ రోడ్లపై నడపడం వల్ల రోడ్లు డ్యామేజ్ అవుతాయన్నారు .వర్షాకాలం ప్రారంభం కావడంతోపాటు రోడ్డు ఉపరితలాలకు జరిగే నష్టం, ప్రజా భద్రతకు కలిగే నష్టాలను పరిగణనలోకి తీసుకుంటే, ప్రజా రహదారులపై ట్రాక్టర్ కేజ్ వీల్స్ వాడకం గణనీయమైన ప్రమాదాన్ని కలిగిస్తుంది తెలిపారు. ట్రాక్టర్ కేజ్ వీల్స్ పదునైన ప్రొజెక్షన్లు రోడ్డుకు నష్టాన్ని కలిగిస్తాయన్నారు.ఈ విషయంలో ట్రాక్టర్ల యజమానులు ,డ్రైవర్లు సహకరించాలని సూచించారు.లేదంటే మోటారు వాహన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మండలంలో పలు వివాహ కుటుంబాలతో పాల్గొన్న

## బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ జులై 12**
బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ సుజాతనగర్ మండలంలో పలువుల వివాహ కుటుంబాలతో మర్యాదపూర్వకంగా వెళ్లి వారిని కలిసి నూతనంగా వివాహం జరిగిన జంటలకు పట్టు వస్త్రాలు అందించటం జరిగినది సర్వారం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ శారద రాము కుమారుడు దంపతులను, సర్వారం బి ఆర్ ఎస్ నాయకులు జరుపుల కుమార్ సింగభూపాలెం సర్పంచ్ కృష్ణ చైతన్య కుటుంబ సభ్యులను నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి పట్టు వస్త్రాలు అందించారు కార్యక్రమంలో మండలంలో నూతనగా పెళ్లయిన దంపతులకు అదేవిధంగా బిఆర్ఎస్ కార్యకర్తలను కుటుంబాలను పమర్శించి యోగక్షేమం తెలుసుకున్నారు వారితో పాటుగా కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య,మాజీ ఉర్దూగర్ చైర్మన్ అన్వర్ పాషా, పాల్వంచ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, కొత్తగూడెం కౌన్సిలర్ అంబుల వేణు, సర్పంచ్ బానోతు లక్ష్మణ్, నున్న వెంకన్న, శ్యామ్ సుందర్ రెడ్డి, మామిడాల సాంబశివరావు, గాజుల కృష్ణ, ఆలవాల కార్తీక్, బాలకృష్ణ, బూరుగు ఇస్తారయ్య, మాసిన శ్రీకాంత్, గరిక వెంకటనారాయణ, బాలాజీ నాయక్, భీముడు, కుమార్, ప్రసాద్, చిట్లూరు సుధీర్, కుమార్ పాల్గొన్నారు

# అన్నదాతలకు బాసటగా మంత్రి "తుమ్మల"

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాల పరవళ్ళు
- సాగునీరు లేక ఎండుతున్న పంటలు - సాగర్ నీటి విడుదలకు కొంతమేర ఆలస్యం
- సీతారామ ప్రాజెక్టు నుంచి - నీరు విడుదలకు మంత్రి ఆదేశం
- మంత్రి ఉత్తమ్ తో మాట్లాడిన మంత్రి తుమ్మల
- రెండు జిల్లాల కలెక్టర్లకు నీటి విడుదలకు కీలక ఆదేశాలు
- మంత్రి తుమ్మలకు జేజేలు పలుకుతున్న రైతులు



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 12**
రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నదాతలకు బాసటగా నిలుస్తున్నారు. శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా సీతారామ ప్రాజెక్ట్ ద్వారా బిజీ కొత్తూరు వద్ద మొదటి పంపు నుంచి సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల చేయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీరు అందక నారుమల్లు, పొలాలకు ఎండిపోతున్న తరుణంలో పంటలకు గోదావరి నీరు విడుదల చేయించి రైతన్నలకు కొండంత భరోసాగా నిలిచారు. రైతుల ప్రజాప్రతినిధుల విజ్ఞప్తితో.జిల్లాలో వర్షాలు సకాలం లో పడక సాగు నీరు లేక పంటలు ఎండి పోతున్నాయని రైతులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. రైతుల విజ్ఞప్తితో రంగంలోకి దిగిన మంత్రి తుమ్మల రైతాంగాన్ని ఆదుకునేందుకు గోదావరి జలాలు విడుదల చేయాలని నిర్ణయించారు. నిర్ణయమే తరువాయిగా సీతారామ ప్రాజెక్టు నుంచి నీటినీ ఉమ్మడి ఖమ్మంలోని జిల్లా నాగార్జునసాగర్ ఆయకట్టుకు విడుదలపై నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తముమార్ రెడ్డి, కలెక్టర్లతో తుమ్మల మాట్లాడారు. ప్రస్తుతం వర్షాలు లేక, సాగర్ నీరు రాక వరి నారుమళ్లు, పొలాలు ఎండిపోతున్నాయని నాగార్జున సాగర్ నుంచి నీటి విడుదల ఆలస్యమవుతోందని, సీతారామ ప్రాజెక్టు నుంచి విడుదలకు నిర్ణయం తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ కు మంత్రి తుమ్మల సూచించారు. వెనువెంటనే విద్యుత్ శాఖ అధికారులు, ఖమ్మం, భద్రాద్రి జిల్లా కలెక్టర్లతోనూ మంత్రి తుమ్మల మాట్లాడారు. రైతంగ అవసరాలు దృష్ట్యా రైతులను ఆదుకునేందుకు తక్షణమే నీటి విడుదలకు కాంగ్రెస్ సర్కార్ నిర్ణయం తీసుకుంది.

**పంటలకు ఊపిరి పోసిన మంత్రి తుమ్మల...**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలో వైరా, సత్తుపల్లి,వర్షదారం మీద ఆధారపడిన అశ్వరావుపేట, కొత్తగూడెం ,పినపాక నియోజకవర్గాల పరిధిలోని లక్షలాది ఎకరాలకు గోదావరి జలాలు అందించి రైతులకు మంత్రి తుమ్మల ఊపిరి పోశారు. లక్షలాది ఎకరాలలో పంటలు సాగు చేసి, నారుమల్లు పోసి వర్షాలు, సాగర జలాల కోసం చూస్తున్న రైతులకు సాగర్ నీరు కొంత ఆలస్యం అయ్యే అవకాశం ఉన్న నేపద్యంలో రైతులు ఆందోళన చెందారు. మంత్రి తుమ్మలకు సమస్యను వివరించారు. నీరు లేకుంటే పంటలు నిలువునా ఎండిపోతాయని తమ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించిన మంత్రి తుమ్మల ఆయకట్టు పరిధిలో రైతులకు నీరు అందించి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. చెప్పిన వెంటనే ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నీరు విడుదల చేయించి... రైతన్నల ఆప్తమిత్రుడిగా చెరగని ముద్ర వేశారు. మంత్రి తుమ్మల అనూహ్య నిర్ణయంతో అన్నదాతలు ఊపిరి పీల్చుకున్నారు. మంత్రి చేసిన కృషికి మంత్రి తుమ్మలకు రైతన్నలు జేజేలు పలుకుతున్నారు.

**జిల్లా సస్యశ్యామలమే తుమ్మల లక్ష్యం...**

ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా మంత్రి తుమ్మల కీలక అడుగులు వేస్తున్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ , సీతమ్మ సాగర్ లతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలు తీసుకొచ్చేందుకు విశేష కృషి చేశారు. సీతారామ ప్రాజెక్టు ఆది నుంచి పూర్తి చేసేలా అహర్నిశలు శ్రమించారు. అన్నదాతలు ఇబ్బందుల్లో ఉన్నారనే మాట వినగానే ప్రభుత్వం యంత్రాంగాన్ని మొత్తం కదిలించి రైతులకు నిరంధించేలా చొరవ చూపారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సీతారామ ప్రాజెక్టు ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ పి డీసీఎల్ ఎస్సీ మహేందర్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని జయలక్ష్మి, సిపిఓ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని

**తొలి సమయం వరంగల్ జూలై 12**



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఈ రోజు 49 వ డివిజన్ ప్రకాష్ రెడ్డి పేటలో రూ.99.70 లతో సైడ్ డ్రైనేజీ మరియు అంతర్గత రోడ్డు నిర్మాణ పనులకు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి నిర్ణీత కాలంలో పనులను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సంబధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ ఏనుగు మానస రామ్ ప్రసాద్,డివిజన్ అధ్యక్షులు కాలువల రాజా మల్లారెడ్డి మరియు కాలనీ పెద్దలు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వరదలపై ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 12**

గోదావరి నదిలో వరద ప్రవాహం పెరిగే అవకాశం నేపథ్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో శని వారం జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరదల కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. వరద ముప్పు ఉన్న లోతట్టు గ్రామాల జనాభాను ముందుగానే గుర్తించి, తాత్కాలిక నివాస శిబిరాల ఏర్పాటు, తాగునీటి సరఫరా, వైద్య సేవలు, శుభ్రత, విద్యుత్ సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజల ప్రాణాలకు ఏమాత్రం హానీ కలగకుండా ఉండేందుకు అన్నివిధాలుగా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డి ఆర్ఎఫ్ బృందాల సహాయాన్ని కోరాలని అధికారులను ఆదేశించారు. పశువుల రక్షణ, పశువులకు అవసరమైన మేత, మందుల లభ్యతను సైతం ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వర్తిస్తుందని తెలిపారు. విద్యుత్ అంతరాయం లేకుండా పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ అధికారులు ముందస్తుగానే ముంపు గ్రామాలను పరిశీలన చేయాలన్నారు. ముంపుకు గురయ్యే అవకాశాలు ఉన్న ప్రాంతాల్లో రక్షణ చర్యలు చేపట్టి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని చెప్పారు. అత్యవసర సేవలకు హెలికాప్టర్ సేవలను వినియోగించుకోవడానికి అనుగుణంగా హెలిపాడ్లు ఏర్పాటు చేయాలని రహదారులు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. వరదల సమయంలో గర్భిణీ మహిళలు ఇబ్బందులు పడకుండా ముందస్తు జాబితాను సిద్ధం చేసి సమీప ఆసుపత్రిలో చేర్పించు విధంగా చర్యలు తీసుకోవాలని, 108 అంబులెన్సు అందుబాటులో ఉంచాలని, ప్రమాదం జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలు, ప్రాథమిక వైద్యంపై సిబ్బందికి శిక్షణ నిర్వహించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. వాగులు, వంకలు పొంగిపొర్లుతుం టాయని ప్రజలు దాటే ప్రయత్నం చేయకుండా భారీ గేడింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే గోదావరి వరదలను సమర్థవంతంగా ఎదుర్కొనేలా ప్రణాళికలు చేపట్టాలని అన్ని శాఖల అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, లోకల్ బాడీస్ అదన కలెక్టర్ విద్యా చందన, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ఎస్ ఇ శ్రీనివాస్ రెడ్డి, ఎన్పీడీసీఎల్ మహేందర్, ఆర్ అండ్ బి ఈ ఈ రమణారావు, డిఎంహెచ్వో జయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ సంజీవరావు, కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, కలెక్టరేట్ ఓ ఎస్ డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ కులాల వసతి గృహాలపై కొరవడిన అధికారుల పర్యవేక్షణ

## వసతి గృహంలో ప్రమాదం పొంచిఉన్న కరెంటు వైర్లు - శుద్ధి చేయని త్రాగు నీరు

**తొలి సమయం: నెల్లికుదురు, జూలై 13.**

నెల్లికుదురు లో షెడ్యూల్ కూలల వసతి గృహం పరిస్థితి అధ్వానంగా ఉన్నదని పిల్లలు వాపోతున్నారు వసతి గృహంలో పిల్లలు చదువుకోవడానికి అనువుగా ఉండాల్సిన వసతి గృహం సరైన వసతులు లేక ఇబ్బందుల కుగురవుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నెల్లికుదురు షెడ్యూల్ కులాల వసతి గృహంలో పిల్లలకు సరైన బెడ్ షీట్స్ లేక రూములలో ఫ్యాన్ లు తిరగక రాత్రి సమయంలో సరిగా నిద్ర పట్టక, దోమల ఇబ్బందులకు తట్టుకోలేక తప్పని పరిస్థితుల్లో పిల్లలు ఇంటికి వెళుతున్నారు. ఇంట్లో పరిస్థితులు అంతంత మాత్రమే ఉండడం వలన పిల్లలు ఇళ్లకు వెళ్లలేక,హాస్టల్లో ఉండలేక నానా ఇబ్బందులకు గురవుతున్నారు.తాగు నీరు కూడా ఎలాంటి పూరీఫైడ్ లేకుండా డైరెక్ట్ పంపు ద్వారా వచ్చిన నీరునే తాగుతున్నారు దీని వల్ల పిల్లలకు సీజన్ వ్యాదులు వచ్చే



ప్రమాదం లేకపోలేదు.మెయిన్ కరెంటు వైర్లు కూడా హాస్టల్ లోపల నుండి లైన్ వెళ్ళింది కరెంటు తీగలు కూడా చాలా కిందికి ఉండటం వల్ల పిల్లలకు ప్రమాదం పొంచి ఉంది అని పిల్లలు భయం వ్యక్తం చేస్తున్నారుఅధికారులు స్పందించి షెడ్యూలు కులాల వసతి గృహాన్ని పర్యవేక్షణ చేసి ఉండవలసిన అన్ని సౌకర్యాలు కలిపించాలని కోరుకుంటున్నారు

# బాసర ఐఐఐటిని అభివృద్ధి చేస్తాం మంత్రి కొండా సురేఖ



**తొలి సమయం వరంగల్ జూలై 12**

బాసరలోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జీ టెక్నాలజీ (ఆర్జీయూకేటీ)ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం ఆమె యూనివర్సిటీ పర్యటన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్యార్థులకు అధునాతన వసతులు, సాంకేతికతతో కూడిన విద్యా విధానాలను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. యూనివర్సిటీ విద్యార్థులు దేశం లోని ప్రఖ్యాత సంస్థల్లో ఉద్యోగాలు సాధిస్తూ ప్రతిష్ఠను పెంచుతున్నారని కొనియాడారు. యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలన్నింటినీ తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ,బోధన, బోధనేతర అంశాల పర్యవేక్షణ కొనసాగుతున్నదని తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో రూ. 3.20 లక్షల వ్యయంతో త్వరలో 'ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్' ప్రారంభం కానుందని చెప్పారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మంత్రులు, అధికారులు సమావేశమై వారి సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోడం నాగేశ్, ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, ఎస్పీ జానకి షర్మిల, ఉపకులపతి గోవర్ధన్, ఓఎస్డీ మురళీ దర్శన్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, ఇతర అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై సీఎం రేవంత్ రెడ్డి నిర్దేశం

## కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతోంది

**తొలి సమయం వరంగల్ జూలై 12**

హైదరాబాద్ బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకువచ్చిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపేందుకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇతర నేతలతో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగ 100 ఏళ్ల బీసీల ఆకాంక్షను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిందని, ఇది రాహుల్ గాంధీ, ఖర్గే నాయకత్వంలో సాధ్యమైందని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లు ఒక గొప్ప సామాజిక న్యాయ కార్యక్రమం అని అన్నారు. గతంలో దళితులు, వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సైతం కాంగ్రెస్ నాయకత్వంలో సోనియా గాంధీ సాహసంతో జరిగిందన్నారు కులగణన చేయడంపై రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో స్పష్టం చేసిన విషయాన్ని గుర్తుచేశారు "రాహుల్ మాట మా శిలాశాసనం". ఒక్క ఏడాదిలో పారదర్శకంగా కులగణన పూర్తిచేశామని పేర్కొన్నారు. ఫిబ్రవరి 4ను సామాజిక న్యాయ దినోత్సవంగా ప్రకటించామని చెప్పార ు. తెలంగాణ మోడల్ కులగ ణనను దేశవ్యాప్తంగా అమలుచే యాలని రాహుల్, ఖర్గే కోరుతున్నారని తెలిపారు. బీజేపీపై విమర్శలు: బీసీ రిజర్వేషన్లపై కేంద్ర బీజేపీ సుప్రీంకోర్టులో వ్యతిరేకంగా అఫిడవిట్ దాఖలు చేసిన విషయాన్ని ఎత్తిచూపారు. 9వ షెడ్యూల్‌లో చేర్చాల్సిన బాధ్యత బీజేపీ ప్రభుత్వానిదని ఆరోపించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు లక్ష్మణ్, ఆర్. కృష్ణయ్య రిజర్వేషన్లపై పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. "మోదీ స్థానంలో రాహుల్ గాంధీ ఉంటే, 48 గంటల్లోనే రిజర్వేషన్లు సాధించేవాడిని" అంటూ ధైర్యంగా అన్నారు. "ప్రధాని మోదీని తెలంగాణ బీజేపీ నేతలు ప్రశ్నించాలి" అంటూ స్పష్టంగా హితవు పలికారు. ప్రభుత్వ నిబద్ధతపై హామీలు: రిజర్వేషన్ల కోసం అవసరమైతే అర్ధరాత్రి కూడా కేబినెట్ సమావేశం ఏర్పాటు చేస్తానని తెలిపారు. బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేయాల్సి వచ్చిందని వివరించారు. గత ప్రభుత్వం చేసిన పంచా యతీరాజ్ చట్టంలోని



50% పరిమితిని సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకురావడం తమదే కృషిగా చెప్పారు. బీసీ రిజర్వేషన్లపై ఎవరు కోర్టుకెళ్లినా, ఉద్దండ న్యాయవాదులను నియమిస్తానని హామీ ఇచ్చారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా లేఖలు ఇచ్చిన వారిని సామాజిక బహిష్కరణకు లోనిచేయాలని పిలుపు నిచ్చారు. ఆఖరి పిలుపు: కాంగ్రెస్ ఎంపీలతో పాటు INDIA కూటమి ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని వెల్లడించారు. అన్ని రాష్ట్రాల్లో రిజర్వేషన్లు అమలు అయితేనే నిజమైన విజయమని పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు ప్రధాన జెండా కావాలని శపథం చేశారు.

# స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్స్ ప్రవేశాల కొరకు ఎంపికలు

**మహబూబాబాద్, జూలై 12:**

తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్ వారిచే నిర్వహించబడుతున్న గచ్చిబౌలి స్టేడియం మరియు ఎల్. బి. స్టేడియం స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్స్ నందు 2025-26 సం. నకు గాను ప్రవేశాల కొరకై ఎంపికలు నిర్వహించబడుచున్నాయి. గచ్చిబౌలి స్టేడియం నందు హాకి అకాడమికి బాలురు 24, బాలికలు 24 %ు% అథ్లెటిక్స్ అకాడమీకి బాలురు 15, బాలికలు 15 మరియు ఎల్. బి. స్టేడియంనందు హ్యాండ్ బాల్ అకాడమీకి బాలురు 14 %ు% ఫుట్ బాల్ అకాడమీకి బాలురు 24 ప్రవేశాల కొరకు 15-07-2025,16-07-2025 తేదీలలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ గచ్చిబౌలి మరియు ఎల్. బి. స్టేడియం నందు హాజరు కాగలరు. ఈ ప్రవేశాలలో పాల్గొనే అభ్యర్థులు క్రింద సూచించబడిన నియమ నిబంధనలు అనుసరించి మరియు క్రింద తెలిపిన ధృవపత్రాలతో హాజరు కాగలరని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఓలేటి జ్యోతి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

**నియమ నిబంధనలు :**

1. 12 నుండి 16 సంవత్సరాలు కలిగి ఉండవలెను. 2. తెలంగాణ క్రీడాకారులై ఉండవలెను. 3. ఎన్ యెస్ ఎఫ్ సబ్ జూనియర్ నేషనల్, యెస్ జి ఏఫై నేషనల్స్ మరియు స్టేట్ అసోసియేషన్ వారు నిర్వహించే స్టేట్ లెవెల్ ఛాంపియన్ షిప్ లలో పాల్గొన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

**ధ్రువీకరణ పత్రములు:**

1. క్రీడల్లో పాల్గొన్న మరియు విజయం సాధించిన ధ్రువీకరణ పత్రము.

2. స్టడీ సర్టిఫికెట్ స్కూలు/ కాలేజీ నుండి పొందినది. 3. జనన ధ్రువీకరణ పత్రము నుండి కానీ మున్సిపల్ కార్పొరేషన్ నుండి గాని పొందినది. 4. ప్రస్తుతము దిగిన పాస్ పోర్ట్ సైజ్ ఫొటోస్ 105. ఆధార్ కార్డు లేదా ఏదయినా నివాస ధ్రువీకరణ పత్రం.

# సమాజ సేవలో ఫొరెన్సిక్ వైద్యుల పాత్ర

## ప్రధానం విభాగాదధిపతి డాక్టర్ లక్ష్మణ్ రావు

**తొలి సమయం వరంగల్ జూలై 12**



నేర నిరోధం లోగాని, విచారణలో గాని ఫోరెన్సిక్ నిపుణులు సమాజానికి ఎంతో సహాయకారిగా ఉండి వారి సేవలను అందిస్తారని తెలంగాణ ఫోరెన్సిక్ మెడిసిన్ జనరల్ సెక్రెటరీ మరియు కాకతీయ వైద్య కళాశాల ఫోరెన్సిక్ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ లక్ష్మణరావు అన్నారు. కాకతీయ వైద్య కళా శాల ఎన్ఆర్ ఐ భవన్లో రెండు రోజుల రాష్ట్ర స్థాయి సదస్సు ముగింపు ఆదివారం సాయంత్రం జరిగింది. ముగింపు ఉపన్యాసం చేస్తూ డాక్టర్ లక్ష్మణ్ రావు నేరం జరిగిన ప్రదేశం లో ఆధారాల సేకరణ, నేర సంబదీకుల భౌతిక ఆధారాల సేకరణ,కోర్టుల్లో జరిగే విచారణ ప్రక్రియలో సహాయం అందించడం ద్వారా ఫోరెన్సిక్ వైద్యులు తమ సేవలను సమాజానికి అందిస్తారన్నారు. కొన్ని ప్రత్యేక సందర్భాలలో నేరాలను నిరోధించే ప్రక్రియలో కూడా ఈ నిపుణులు తమ సేవలను అందిస్తారని కొనియాడారు. రెండు రోజులపాటు జరిగిన చర్చ సమావేశాల ద్వారా నైపుణ్యాలను పెంచుకున్న వైద్యులు తమ సేవలను మరింతగా అందించాలని పిలుపునిచ్చారు. సదస్సుల్లో కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్య, ఫోరెన్సిక్ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అభిజిత్ సుబేదా, ఉస్మానియా ఆస్పత్రి ఫోరెన్సిక్ వైద్యవిభాగాధిపతి డాక్టర్ శ్రీధరరాచారి, గాంధీ ఆస్పత్రి వైద్య విభాగాధిపతి డాక్టర్ కృపాసింగ్, మేజర్ డాక్టర్ నవీన్, కాకతీయ మెడికల్ కళాశాలతో సహా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వచ్చిన ఫోరెన్సిక్ డాక్టర్లు పాల్గొన్నారు. అనంతరం ఫోరెన్సిక్ డాక్టర్ల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించి పలు నిర్ణయాలు తీసుకున్నారు.

# సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏసీపీగా గిరికుమార్ బాధ్యతల స్వీకరణ

**తొలి సమయం వరంగల్ జూలై 12**



హనుమకొండ,రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో వరంగల్ విభాగానికి ఏసీపీగా గిరికుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ శాఖ అధికారులు, సిబ్బంది గిరికుమార్‌కు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఆయనను కొత్తగా ఏర్పాటు చేసిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏసీపీకి మర్యాదపూర్వకంగా కలిసిన అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. గిరికుమార్ గతంలో నేర విచారణల్లో తన అనుభవంతో పలు కీలక కేసులను విజయవంతంగా పరిష్కరించిన ఘనత కలిగిన అధికారి. ఆయన నాయకత్వంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో మరింత బలోపేతమవుతుందన్న నమ్మకాన్ని అధికారులు వ్యక్తం చేశారు.

# మాజీ కార్పొరేటర్ బయ్య రాజలక్ష్మిని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

**తొలి సమయం వరంగల్ జూలై 12**



వరంగల్ 20వ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ బయ్య స్వామి సతీమణి మరియు స్వయంగా మాజీ కార్పొరేటర్ అయిన శ్రీమతి బయ్య రాజలక్ష్మి గారు ఇటీవల మోకాల ఆపరేషన్ చేయించుకున్న సందర్భంగా, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆమెను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మహమ్మద్ ఇక్బాల్, 19వ డివిజన్ అధ్యక్షుడు చిలువేరు పవన్, బిల్లా శివ, చిర్రా అభిషేక్, కిరణ్ నాయక్, కేశవ్, బోయిన దేవేందర్, కిషోర్, కూరాకుల చంద్రశేఖర్, తాండ్ర లింగయ్య, జన్ను వెంకన్న, మేకల అరుణ్, సుంకరి భాగ్యలక్ష్మి, కవిత, సృజన తదితరులు పాల్గొన్నారు. శ్రీమతి రాజలక్ష్మి త్వరగా కోలుకోవాలని నేతలు, కార్యకర్తలు ఆకాంక్షించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని సహానుభూతి తెలియజేశారు.

# ఫేక్ సర్టిఫికెట్ల ముఠాపై టాస్క్ ఫోర్స్ దాడి నల్లవెల్లి అమరేందర్ అరెస్ట్



తొలి సమయం వరంగల్ జూలై 12

వరంగల్,హనుమకొండ నగరంలోని వేణు రావు కాలనీలో ఆన్లైన్ ఫేక్ సర్టిఫికెట్లు తయారీకి పాల్పడుతున్న నల్లవెల్లి అమరేందర్‌ను టాస్క్ ఫోర్స్ పోలీసులు మట్టెవాడ పోలీస్ స్టేషన్ మరియు రెవెన్యూ అధికారుల సహకారంతో అరెస్ట్ చేశారు.అమరేందర్ (వయస్సు 35), తండ్రి రాజేశ్వరరావు, నివాసం నయీమ్ నగర్, హనుమకొండ. ఇతడు వేణు రావు కాలనీలో "హనుమాన్ ఆన్లైన్ సెంటర్" నడుపుతూ, ప్రభుత్వ అధికారుల సంతకాల ఫోర్జరీ చేసి, హైదరాబాద్ మున్సిపాలిటీ మరియు వరంగల్ రెవెన్యూ అధికారులకు సంబంధించిన ఫేక్ సర్టిఫికెట్లు తయారు చేస్తున్నాడు.ఇతడు ప్రజల ఆధార్ మార్పులు/చేర్పుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని ఏజెంట్ల మద్దతుతో జనన, నివాస సర్టిఫికెట్లను డూప్లికేట్‌గా తయారు చేసి, ఆధార్ సెంటర్ల సాయంతో ఆధార్ కార్డుల్లో మార్పులు చేస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.దాడిలో సీజ్ చేసిన వస్తువులు:ఖాళీ ఫార్మాట్ పేపర్లు (హైదరాబాద్ మున్సిపాలిటీ,MeeSeva) ప్రింటర్,కీబోర్డ్,రెండు మొబైల్ ఫోన్లుచట్టపరమైన చర్యలు:ఇతనిపై BNS సెక్షన్లు 318(2)(4), 336(2)(3), 337, 340(1)(2) ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.మట్టెవాడ పోలీస్ విజ్ఞప్తి:ప్రజలు ఇటువంటి నకిలీ సర్టిఫికెట్ల మోసాలకు లోనవకూడదు. ప్రభుత్వ అధికారుల ద్వారా మాత్రమే ధృవపత్రాలు పొందాలి. ఎవరైనా అక్రమంగా సర్టిఫికెట్లు పొందే ప్రయత్నం చేస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మట్టెవాడ పోలీస్ శాఖ హెచ్చరించింది

# ఉత్సాహంగా సాగిన ఫ్రెండ్లీ పోలీస్ అండ్. ప్రెస్ క్రికెట్ మ్యాచ్‌లు

**క్రికెట్ మ్యాచ్‌లను ప్రారంభించి**

**క్రికెట్ ఆడిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**




(రాజన్న సిరిసిల్ల ) 12 జూలై,

జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెండ్లి క్రికెట్ మ్యాచ్ లలో పోలీస్ .ఎ .టీమ్ సిరిసిల్ల ప్రెస్ టీమ్, పోలీస్. బి. టీమ్ , వేములవాడ ప్రెస్ టీమ్ ల మధ్య ఉత్సాహంగా కొనసాగిన క్రికెట్ పోటీలు శనివారం రోజున జిల్లాలోని స్థానిక కళాశాల మైదానంలో పోలీస్ , ప్రెస్ మధ్య జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లను జిల్లా ఎస్పీ ప్రారంభించారుమొదటగా పోలీస్ ఏ టీమ్, సిరిసిల్ల ప్రెస్ మధ్య జరిగిన మ్యాచ్ లో పోలీస్ ఏ టీమ్ గెలుపొందగా రెండవ మ్యాచ్ లో పోలీస్ బి టీమ్ , వేములవాడ ప్రెస్ మధ్య జరుగగా వేములవాడ ప్రెస్ టీమ్ గెలుపొంద గా ఫైనల్ మ్యాచ్ పోలీస్ ఏ టీమ్ వేములవాడ ప్రెస్ టీమ్ అడగా మొదట బ్యాటింగ్ చేసిన పోలీస్ ఏ టీమ్ నిర్ణిత 10 ఓవర్లలో 77 పరుగులు చేయగా వేములవాడ ప్రెస్ జట్టు నిర్ణిత 10.ఓవర్లలో 73 పరుగులు చేయగా పోలీస్ ఏ టీమ్ 4 పరుగుల తేడాతో గెలుపొందడం జరిగింది.మొదటి ప్లేస్ పోలీస్ ఏ టీమ్.రెండవ ప్లేస్ వేములవాడ ప్రెస్ టీమ్.మూడవ ప్లేస్ సిరిసిల్ల ప్రెస్ టీమ్. గెలుపొంధాయి అనంతరం జట్ల సభ్యులకు జిల్లా ఎస్పీ బహమతులు అందించారు ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడల తో మానసిక ఉల్లాసం పెంపొందు తుందని నిత్యం బిజీగా ఉండే పోలీసులు, జర్నలిస్టులు కొంత సేపు ఆహ్లాదకరంగా గడిపారు అని అన్నారు. ప్రెస్, పోలీసుల మధ్య మంచి సస్సబంధాలు ఉండడానికి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందని. ప్రతి సంవత్సరం ఒక సారి ఈ విధంగా క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆటవిడుపుతో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని. అభిప్రాయపడ్డారుక్రికెట్ మ్యాచ్ ప్రారంబోత్సవం ముందు సిరిసిల్ల, టీవి 9 రిపోర్టర్ ప్రసాద్ ఇటీవల గుండెపోటుతో మరణించగా 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారుఈకార్యక్రమంలో పోలీస్ అధికారులు పాత్రికేయులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# దుబ్బాక పోలీస్ స్టేషన్ ఎస్ఐ కీర్తి రాజ్‌ను సన్మానం చేసిన అఖిల రాజ్ పౌండేషన్ బృందం



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో దుబ్బాక, 12 జూలై:

దుబ్బాక పోలీస్ స్టేషన్ ఎస్.ఐ కీర్తి రాజ్ ను శనివారం అఖిల రాజ్ పౌండేషన్ బృందం కలిసి మెమోంటల్ అందజేసి శాలువతో సన్మానం చేశారు.ఈ అఖిల రాజ్ పౌండేషన్ బృందం ఇనుప రవి,బీమరి రాజు, బాలశేఖర్,కంకణాలచంద్రం,విజయ్,మహెష్,అహోబిలం వెంకటేశ్వర్లు,జోగు సాగర్ అనిల్,స్వామి,పలువురు ఉన్నారు.

# ఖాజీపేటలో జాతీయస్థాయి ఖోఖో పోటీలు

## ఉనికిచర్లలో స్పోర్ట్స్ స్కూల్,మినీ స్టేడియం - రాష్ట్ర ఖోఖో సంఘం అధ్యక్షులు జంగా



తొలి సమయం వరంగల్ జూలై 12

జంగా'కు ఘన సన్మానం తరలివచ్చిన క్రీడా సంఘాలు, అభిమానులు రాష్ట్ర క్రీడా చరిత్రలో తొలిసారిగా సీనియర్ నేషనల్ ఖోఖో ఛాంపియన్షిప్ కు ఖాజీపేట ఆతిథ్యమివ్వనున్నట్లు తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ ,రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి తెలిపారు.ఈ మేరకు వరంగల్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండలోని శ్యామల గార్డెన్ లో ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎథిక్స్ కమిటీ కన్వీనర్ గా,సౌత్ జోన్ ఖో ఖో అసోసియేషన్ చైర్మన్ ఎన్నికైన జంగా రాఘవరెడ్డి,కేకేఎఫ్ఐ ఉపాధ్యక్షులు సీతారాంరెడ్డి,కేకేఎఫ్ఐ కార్యవర్గ సభ్యులు ఎన్, కృష్ణమూర్తి,ప్రసాద్, సౌత్ జోన్ ఖో ఖో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన వై మహేందర్ రావుల సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ఖో ఖో ఫెడరేషన్ లో ప్రతిష్టాత్మకమైన ఎథిక్స్ కమిటీ కన్వీనర్ల తన ఎన్నికకు సహకరించిన ఖోఖో ఫెడరేషన్ బాధ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం తో పాటు దేశంలో క్రమశిక్షణ తో కూడిన ఖోఖోను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు. జాతీయస్థాయి వేదికగా తెలంగాణ క్రీడాకారులు రాణించేందుకు దాదాపు 12 లక్షలతో ఖోఖో మ్యాట్లను అందించినట్లు చెప్పారు. పర్యవసరంగా సబ్ జూనియర్ నేషనల్లో మన రాష్ట్ర జట్టు రజత పతకం సాధించినట్లు చెప్పారు.ఖోఖో తోపాటు మిగతా క్రీడల అభివృద్ధికై ఉనికికిచర్ల సమీపంలో ఎమ్మెల్యే కడియం సహకారంతో మినీ స్టేడియం తో పాటు క్రీడా పాఠశాలను ప్రారంభించినట్లు తెలిపారు ఈ విషయమై త్వరలో ముఖ్యమంత్రి క్రీడా సంఘాల ఆధ్వర్యంలో కలవనున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం క్రీడారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని ప్రజా ప్రభుత్వంలో బడ్జెట్లో క్రీడా రంగానికి 465 కోట్లు కేటాయించినట్లు తెలిపారు గత ప్రభుత్వం నుండి క్రీడా సంఘాలకు అందించవలసి ఉన్న 12 కోట్లను ప్రభుత్వం ద్వారా అందించేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు. ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సీతారామిరెడ్డి మాట్లాడుతూ స్వల్ప వ్యవధిలోనే ఖో ఖో క్రీడాభివృద్ధికీ విషేశంగా కృషిచేసిన జంగా రాఘవరెడ్డి నేతృత్వంలో దక్షిణ భారతదేశంతోపాటు దేశంలో ఖోఖో క్రీడ గణనీయంగా అభివృద్ధి చెందినున్నట్లు చెప్పారు. సమర్థుడైన జంగాకు ఈ పదవి వరించిందన్నారు. జాతీయస్థాయి సీనియర్ ఖోఖో పోటీల విజయవంత నిర్వహణకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సంపూర్ణ సహకారం అందించనున్నట్లు చెప్పారు.తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రానికి ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో కీలక పదవులను లభించడం సంతోషదాయ కమన్నారు.ఈ స్ఫూర్తితో భవిష్యత్తులో రాష్ట్రంలో ఈ క్రీడ మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. జంగా రాఘవరెడ్డి నేతృత్వంలో జాతీయస్థాయి పోటీలను కనివిని ఎరగని రీతిలో నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం వరంగల్ జిల్లా ఖోఖోఅసోసియేషన్ తో పాటు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కోకో అసోసియేషన్ ల్ల,తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్,అథ్లెటిక్స్,రెజ్లింగ్, జూడో అసోసియేషన్ ల ఆధ్వర్యంలో జంగా రాఘవరెడ్డిని సన్మాన పత్రాలు,జ్ఞాపికలు అందజేసి గజమాలలతో ఘనంగా సన్మానించారు. జంగా రాఘవరెడ్డి తో పాటు మిగతా పదవులకు ఎంపికైనా సీతారామిరెడ్డి కృష్ణమూర్తి ,ప్రసాద్ మహేందర్ రావు లను అతిథులు సన్మానించారు. తరలివచ్చిన అభిమానులు..ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎథిక్స్ కమిటీ కన్వీనర్ గా,సౌత్ జోన్ ఖో ఖో అసోసియేషన్ చైర్మన్గా ఎన్నికైన జంగా రాఘవరెడ్డి సన్మాన కార్యక్రమానికి క్రీడా సంఘాలతో పాటు క్రీడాకారులు,క్రీడా అభిమానులు, జంగా అభిమానులు,నగరంలోని పలు డివిజన్లో తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతి నిధులు మాజీ ప్రజాప్రతి నిధులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విశేషంగా తరలివచ్చారు. అభిమానులు రాకతో సన్మాన కార్యక్రమం కోలాహలంగా మారింది. జంగాపై అభిమానంతో గజమాలలు జ్ఞాపికలతో సన్మాన కార్యక్రమం ఆధ్యాంతం ఉత్సాహంగా పూల వర్షంతో జంగాకు స్వాగతం పలుకుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్ర ఖోఖో క్రీడాభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ఖోఖోఅసోసియేషన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కత్తి కుమారస్వామి, తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం అధ్యక్షులు బి. కైలాసం యాదవ్ తెలంగాణ అథ్లెటిక్స్,హ్యాండ్ బాల్,రెజ్లింగ్ అసోసియేషన్ ల ప్రధాన కార్యదర్శులు కే సారంగపాణి,శ్యామల పవన్ కుమార్, మహమ్మద్ కరీం,వరంగల్ జిల్లా క్రీడా సంఘాల బాధ్యులు పి రమేష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి లిల్లీ ఫ్లోరెన్స్, సాంబశివరావు,ఖో ఖో అసోసియేషన్ బాధ్యులు రాజారపు రమేష్,సురేష్ , స్వప్న,రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ సమాష్యలపై నిరంతర పోరాటం

## -తుడుం దెబ్బ, ఆదివాసీ ఉద్యోగ సంఘం









తొలి సమయం కొత్తగూడెం జులై 12

కొత్తగూడ మండలం కేంద్రంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ , ఆదివాసీ ఉద్యోగులు,పలు ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశం లో ఉమ్మడి కొత్తగూడ మండలం లోని ఏజెన్సీ ప్రాంత సమస్య లపై చర్చించడం జరిగింది.ఆదివాసీలు సాగు చేస్కుం టున్నా పోడు భూము లన్నింటికి హక్కు పట్టాలు ఇవ్వాలి. సాగుదారులపై అటవీ అధికారుల దాడులను తిప్పి కొట్టాలి.ఆదివాసీలను భయభంత్రులకు గురి చేస్తున్న అటవీ అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలి.ఉమ్మడి మండలంలో ఆదివాసీ రైతులకు పట్టా బుక్ లు ఉన్న రైతు భరోసా అందడం లేదు అందరికి అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి. %+గా చీ% 3 నీ పునరుద్ధరించే వరకు ఆదివాసీ సంఘాలు ఐక్యంగా పోరాడాలి.అంతే కాకుండా అన్ని ఏజెన్సీ చట్టాలను, జీవో లను పకడ్బందీగా అమలు చేసేవరకు సమిష్టిగా పోరాడుతామనీ వక్తలు పిలుపునిచ్చారు...ఆగస్టు 09 న కొత్తగూడ గంగారం మండల కేంద్రాలో జరుపతల¯ ఎట్టినాప్రపంచం ఆదివాసీ దినోత్సవనికి అన్ని గ్రామాల దొర పటేల్లు, ఆదివాసీ యువకులు, ఆదివాసీ ప్రజలు,విద్య వేత్తలు హాజరై విజయవంతం చేయాలనీ కొరకు. ఇదే రోజున అన్ని గ్రామాల ప్రజలు తమ గ్రామాల్లో ఆదివాసీ జెండాను ఎగురా వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ" రాష్ట్ర ఉపాధ్యక్షులు భూర్క యాదగిరి,రాష్ట్ర కార్యదర్శి మల్లెల రాము, పూనేం సందీప్ దొర తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కొత్తగూడ, పెనక సతీష్ మండల తుడుం దెబ్బ నాయకులు, ఆదివాసీ ఉద్యోగులు వట్టం సాయిలు, కల్తీ ఎల్లయ్య, చుంచ సారయ్య దొర,సువర్ణపాక సమ్మయ్య, పూనేం రాం చందర్, వాసం కిసెందర్, జేజ్జరీ శివ క్రిష్ణ, ఈసం నర్సింగ రావు, డా.పుల్సం సాంబయ్య, పూనేం పూర్ణ చందర్,ఈసం రంగా రావు,తాటి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# భూ,ఆర్థికనేర గాళ్ళు, చెరువుషికాలు”

## చెరబట్టి నోళ్ళకే ప్రధాన పార్టీల ప్రియారిటి

కమిట్మెంట్, సామాజిక బాధ్యత ఉన్న నాయకులకే ప్రాధాన్యత ఉండాలని

రెండు జాతీయ పార్టీల శ్రేణులు జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు

ఆర్థికనేరగాళ్ళు అసైన్డ్ ల్యాండ్ చెరువుషికాల మాయగాళ్ళు ఇసుక, మట్టి మైనింగ్,

లిక్కర్ మాఫియానేర చరిత్రలు ఉన్నోళ్లను రెండు ప్రధాన పార్టీలు దూరం పెట్టాలి..

**“మానుకోట జిల్లా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో పోరాటం, తెగువ, త్యాగాలు చేసి ప్రత్యేకతను సంతరించుకున్నది, అనేవిషయం తీసిపోనిది అంతే సమానంగా గత బిఆర్ యెస్ పాలన లో ప్రభత్వ భూముల విధ్వంసం భూకబ్జాలు, అవినీతి దోపిడీ, అడ్డగోలు నాయకులకు అడ్డాగా మారింది అనే ప్రచారం, ఆరోపణలు కూడా బలంగానే ఉన్నాయి, పోలీసు, రెవెన్యూ,వ్యవస్థలను నిర్వీర్యం చేసి మొత్తం భూ రికార్డులు మార్చేసి, బై నెంబర్లతో బురిడీ కొట్టించి, జిల్లా మొత్తం వేల కోట్ల ఆర్థిక నేరాలమయం అయ్యింది అనే నగ్నసత్యం జిల్లా ప్రజల్లోను రాష్ట్రం లోను బలమైన ఆరోపణలు విమర్శలు కొనసాగుతున్నాయి, ఇటీవల ప్రభుత్వ ఇన్వెస్టిగేషన్లోనూ తేట తెల్లం అయినట్లు కూడా తెలుస్తోంది, ఆ పరిస్థితి నుండి మానుకోట జిల్లా రాజకీయ ముఖచిత్రం లో మౌలికమైన మార్పు రావాలంటే రెండు జాతీయ పార్టీల్లోనూ కమిట్మెంట్ ఉన్న నూతన నాయకత్వానికి అవకాశాలు ఇవ్వాలని ఆ పార్టీల్లోని పునాదిశ్రేణులు కోరుకుంటున్నాయి”**





**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ జులై 12:**
గత పాలనలోని కబ్జాకు గురైన ప్రభుత్వ భూములు చెరువు షికాలు,అవినీతికి అడ్డాగా మారిన రెవెన్యూ పోలీస్ వ్యవస్థలను ప్రక్షాళన చెయ్యాలని ప్రజలు కోరుకుంటున్నారు, జిల్లాలో పారదర్శక ప్రజా పాలనకు స్వీకారం చుట్టాలని భూకబ్జాలు, ఆర్థిక నేరాలు, రౌడీ షీటర్స్ కుటుంబ నేపథ్యం, చీకటి కోణాల నేపథ్యం ఉన్న వ్యక్తులకు రెండు జాతీయ పార్టీలు వేదికలు కావొద్దని జిల్లా ప్రజల్లోను, ఆ రెండు జాతీయ పార్టీల పునాది శ్రేణులోనూ విమర్శలు, ఆరోపణలు ఊపందుకున్నాయి, ప్రజల నుండి బహిర్గతంగానే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి, గత ప్రభత్వ దోపిడీకి భిన్నంగా మానుకోటను అవినీతి రహిత జిల్లా గా పునరుద్ధరించాలంటే అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య, నాయకత్వంలోనూ కార్యకర్తల్లోనూ భావజాలపరమైన విభజన రేఖలు ఉండాలని,ప్రతిపక్ష అధికార పక్షం పోటా పోటీ విధానాలు ఉండాలని రెండు ప్రధాన పార్టీల కార్యాచరణ ఉండాలని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు

### భూకబ్జాకోరులు, ఆర్థిక నేరగాళ్ళు

జిల్లా పదవుల కోసం భూ భాకాసురులు, ఆర్థికనేరగాళ్ళు గుడిని గుడిలింగాన్ని స్వాహా చేసే ఘరానా మోసగాళ్ళకే పార్టీలు ప్రియారిటి ఇస్తున్నాయి అని, డబ్బులు పంచేసత్తా, మీడియాను మేనేజ్ చేసే ఆర్థిక పరిపుష్టి ని దృష్టిలో ఉంచుకొని జాతీయ పార్టీలు బాధ్యతలు అప్పజెప్పితే. జిల్లాలో అవినీతిర హిత, బడుగు బలహీనుల సంక్షేమమే లక్ష్యం కాదు గదా.. దోచింది దాచుకునే సెటిల్మెంట్ల వ్యవస్థగానే శాశ్వతంగా నిలుస్తోందని, గత దోపిడీ అవినీతి పాలన మరింత బలంగా పునాదులు వేసుకుంటుందని ఆ పార్టీల పునాది శ్రేణులు కమిట్మెంట్ ఉన్న కార్యకర్తల తో పాటు జిల్లా ప్రజలు అనేక అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు, ప్రధాన పార్టీల్లో కీ రోల్ ను పోషించే పదవులను జిత్తులమారి నాయకత్వానికి వప్ప జెప్పకుండా రెండు ప్రధాన పార్టీలు స్ఫూర్తిదాయకమైన వ్యక్తులకే ప్రాముఖ్యతను ఇవ్వాలని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు..

# మళ్లీ అమల్లోకి అంబేద్కర్ ఓవర్ సీస్ పథకం



**నెల్లూరు, జూలై 12,**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు శుభవార్త తెలిపింది. ‘అంబేద్కర్ విదేశీ విద్యా నిధి’ పథకాన్ని పునరుద్ధరించనున్నట్లు మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి ప్రకటించారు. ఎన్నికల హామీ మేరకు, త్వరలోనే నియమాలు రూపొందించి, ఎక్కువ మంది విద్యార్థులకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోనున్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ఈ పథకం కింద రూ.364 కోట్లు ఖర్చు చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించనున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు తీపికబురు చెప్పింది.. మరో పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధమైంది.. ఈ మేరకు మంత్రి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి కీలక ప్రకటన చేశారు.

‘అంబేద్కర్ విదేశీ విద్య పథకం (అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి)’ పునరుద్ధరిస్తామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, త్వరలోనే దీనికి సంబంధించిన నియమాలను రూపొందించాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా ఎక్కువ మంది విద్యార్థులకు లబ్ధి చేకూరేలా చూడాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఈ మేరకు మంత్రి స్వామి విదేశీ విద్యకు సంబంధించి సమావేశాలు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.గత టీడీపీ ప్రభుత్వం 2016లో ఈ పథకాన్ని ప్రారంభించింది.. అప్పుడు 4,923 మంది విద్యార్థులకు రూ.364 కోట్లు ఖర్చు చేశారు. ఏ యూనివర్సిటీలో సీటు వచ్చినా ఈ పథకం వర్తించేది. గత ప్రభుత్వ హయాంలో ఈ పథకం అమలులో మార్పులు చేశారు.. ఈ మేరకు %ఝూ% ర్యాంకింగ్స్‌లో 200లోపు ఉన్న యూనివర్సిటీల్లో సీటు పొందిన వారికే ఈ ఫథకాన్ని అమలు చేసిన సంగతి తెలిసిందే. అయితే 2024 ఎన్నికల సమయంలో కూటమి మేనిఫెస్టోలో విదేశీ విద్య పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చింది. ఈ మేరకు అధికారులు ఈ పథకం అమలుపై కసరత్తు చేస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఉన్నట్లుగానే ఎక్కువమంది విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు అవకాశం కల్పించాలని భావిస్తున్నారు. గత ప్రభుత్వం పెట్టిన కఠిన నిబంధనలను తొలగించి.. ఎక్కువ మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు అర్హత వచ్చేలా కొత్త మార్గదర్శకాలను రూపొందించనున్నారు. ప్రతి ఏడాది జులై, నవంబర్ నెలల్లో దరఖాస్తులు స్వీకరించాలని భావిస్తున్నారు.ఈ విదేశీ విద్య పథకం కింద.. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.25 లక్షలు, బీసీ, మైనారిటీలకు రూ.20 లక్షలు, ఈబీసీ, కాపు విద్యార్థులకు రూ.15 లక్షలు రూపాయలు చొప్పున అందించాలని భావిస్తున్నారు. అయితే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అదనంగా నిర్వహణ ఖర్చుల కోసం మరో రూ.5 లక్షలు ఇవ్వాలని సూచించారు. పీజీ, పీహెచ్‌డీ, ఎంబీబీఎస్ కోర్సులు చేసే విద్యార్థులకు కూడా ఈ పథకాన్ని అమలు చేసే ఆలోచనలో ఉన్నారు. 2014 నుంచి 2019 మధ్య టీడీపీ ప్రభుత్వం అంబేద్కర్, ఎన్టీఆర్ పేర్ల మీద ఈ పథకాన్ని అమలు చేసిన సంగతి తెలిసిందే. గత ప్రభుత్వ హయాంలో ఈ పథకానికి ఉన్న అంబేద్కర్ పేరును తొలగించేసి జగనన్న విదేశీ విద్య పేరు పెట్టారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అంబేద్కర్ పేరుతోనే పథకాన్ని అమలు చేయాలని భావిస్తోంది. త్వరలోనే ఈ పథకంపై పూర్తిగా క్లారిటీ రానుంది.

## సెప్టెంబర్ 24 నుంచి బ్రహ్మోత్సవాలు

**తిరుమల, జూలై 12,**
తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు రంగం సిద్ధమవుతోంది. సెప్టెంబర్ నెలలో తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో టీటీడీ ఏఈవో వెంకయ్య చౌదరి శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. సెప్టెంబర్ 28న గరుడ వాహన సేవ నిర్వహించనున్నారు. ఈ క్రమంలో అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేసి శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు నిర్దేశిత సమయంలో పూర్తయ్యేలా చూడాలని టీటీడీ ఏఈవో ఆదేశించారుతిరుమల శ్రీవారి భక్తులకు ముఖ్య గమనిక. తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ నెలలో జరగనున్నాయి. సెప్టెంబర్ 24 నుంచి.అక్టోబర్ 2వ తేదీ వరకూ తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై టీటీడీ ఏఈవో వెంకయ్య చౌదరి గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 16వ తేదీ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. సెప్టెంబర్ 23వ తేదీ శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగుతుంది. సెప్టెంబర్ 24న ధ్వజారోహణం ఉంటుంది.బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వాహన సేవలు నిర్వహిస్తారు. ఇక తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలలో ముఖ్యమైన గరుడ వాహన సేవను సెప్టెంబర్ 28వ తేదీ జరగనుంది. అక్టోబర్ ఒకటో తేదీ రథోత్సవం నిర్వహిస్తారు. అక్టోబర్ రెండో తేదీ చక్రస్నానంతో తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. మరోవైపు బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకుని తిరుమల తిరుపతి దేవస్థానం.. ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయనుంది. అలాగే , దివ్యాంగులు, వృద్ధులు, చంటి పిల్లల తల్లిదండ్రులు, ఎన్ఆర్ఐ, దాతల దర్శనాలు కూడా రద్దు చేస్తారు.బ్రహ్మోత్సవాల సమయంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని.. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని టీటీడీ ఏఈవో అధికారులను ఆదేశించారు. క్యూలైన్లు, మాడ వీధుల్లోని గ్యాలరీలు, ముఖ్యమైన చోట్లు శ్రీవారి భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్యాలరీల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని.. తిరుమలలో ఆకర్షణీయంగా విద్యుత్ అలంకరణలు, ఫల, పుష్ప ప్రదర్శన ఏర్పాటు చేయాలని వెంకయ్య చౌదరి ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా లడ్డూలు నిల్వ ఉంచుకోవాలని ఆదేశించారు. అలాగే గరుడ వాహన సేవ సందర్భంగా తిరుమల కొండపైకి వాహనాల రాకపోకలపైనా చర్యలు చేపట్టాలని సూచించారు

## ఆ ఐదుగురిపై వేటు ఖాయమా...

విజయవాడ, జూలై 12,
ఏపీ క్యాబినెట్లో మార్పులు తప్పవా? ఓ ఐదుగురు మంత్రుల ఉద్వాసన తప్పదా? వారిపై సీఎం చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నారా? వారి పనితీరు మారడం లేదా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు అలానే ఉన్నాయి. నిన్న జరిగిన క్యాబినెట్ భేటీలో చంద్రబాబు మంత్రుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. పదే పదే పని తీరు మార్చుకోవాలని సూచించినా.. కొందరి తీరు మారకపోవడంపై ఆయన తీవ్ర అసహనంతో ఉన్నట్లు సమాచారం. రోజులు లెక్కబెట్టుకోవాలని.. మీ స్థానంలో కొత్త మంత్రులు వస్తారంటూ ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేసినట్లు ప్రచారం సాగుతోంది. ఓ ఐదుగురిపై తప్పకుండా వేటు వేస్తారని టాక్ ప్రారంభం అయ్యింది.ప్రస్తుతం ఏపీ క్యాబినెట్లో ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. మిగతా 24 మంది మంత్రుల్లో.. జనసేన నుంచి ముగ్గురు.. బిజెపి నుంచి ఒకరు ఉన్నారు.. టిడిపి నుంచి 19 మంది మంత్రి పదవులు నిర్వర్తిస్తున్నారు. అయితే మెగా బ్రదర్ నాగబాబునుక్యాబినెట్ లోకి తీసుకుంటామని సీఎం చంద్రబాబు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే నాగబాబు ఎమ్మెల్సీ అయ్యారు. ఆయనను మంత్రివర్గంలోకి తీసుకోవడం ఖాయంగా తేలింది. మరోవైపు మరో పదవిని బిజెపి కోరుతోంది. ఇంకోవైపు ఓ ముగ్గురు మంత్రుల పనితీరు బాగాలేదు. మరో ఇద్దరి తీరుపై ఫిర్యాదులు వస్తున్నాయి. దీంతో ఐదుగురిని తొలగించి మంత్రి వర్గాన్ని విస్తరిస్తారని ప్రచారం నడుస్తోంది.ముఖ్యంగా ఉత్తరాంధ్రకు చెందిన ఓ మంత్రి విషయంలో సీఎం చంద్రబాబు అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. చంద్రబాబు అనుకున్న స్థాయిలో ఆయన పని చేయడం లేదని తెలుస్తోంది. ఇంకోవైపు గోదావరి జిల్లాకు చెందిన ఓ మంత్రి తీరుపై కూడా అనేక రకాల వివాదాలు ఉన్నాయి. ఆయనను సైతం మారుస్తారని టాక్ ప్రారంభం అయ్యింది. రాయలసీమ జిల్లాకు చెందిన ఓ మంత్రి వ్యవహార శైలి కూడా బాగాలేదని చంద్రబాబుకు ఫీడ్బ్యాక్ వచ్చింది. ఆయనను సైతం మార్చేస్తారని తెలుస్తోంది. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి టిడిపిలో చేరిన ఓ నేత మంత్రి పదవి దక్కించుకున్నారు. టిడిపి శ్రేణులను ఆయన పట్టించుకోవడం లేదన్న ఫిర్యాదులు వస్తున్నాయి. సో ఓ ఐదుగురు మంత్రులకు పదవి గండం పొంచి ఉందన్నమాట. ఏపీలో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. అప్పుడే మంత్రివర్గ విస్తరణ చేపడతారా? మంత్రులను తొలగిస్తారా? అనే ప్రశ్న కూడా వినిపిస్తోంది. చాలామంది సీనియర్లు మంత్రి పదవుల కోసం ఎదురుచూస్తున్నారు. తమకు మంత్రి పదవి లభిస్తుందని ఆశతో ఉన్నారు. అయితే సామాజిక సమీకరణలతో పాటు రాజకీయ కోణంలో ఆలోచించి మంత్రి పదవులు ఇవ్వాల్సి ఉంటుంది.

## తిరుమల ప్రసాదంలో సిక్కోలు జీడిపప్పు

**శ్రీకాకుళం, జూలై 12 :** శ్రీకాకుళం జిల్లా పలాస జీడిపప్పుకు మరోసారి ప్రత్యేక గుర్తింపు లభించింది. జాతీయస్థాయిలో ఉత్తమ అవార్డు సాధించింది. వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్ (ఓటిఓపి) పథకంలో భాగంగా ఈ అరుదైన రికార్డును సొంతం చేసుకుంది.ఇప్పటికే తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో పలాస జీడిపప్పును వినియోగిస్తున్నారు. శుచి, శుభ్రతకు పెట్టింది పేరు. ఆపై ఎంతో రుచిగా ఉంటుంది ఇక్కడ జీడిపప్పు. అంతర్జాతీయంగా కూడా ఎగుమతి అవుతోంది. జాతీయస్థాయిలో ఇక్కడ జీడిపప్పుకు గిరాకీ. ఈ ఏడాది ఉత్తమ జాతీయ అవార్డుకు ఎంపికయింది పలాస జీడిపప్పు. దీంతో మరోసారి శ్రీకాకుళం జిల్లా జాతీయస్థాయిలో చర్చకు వచ్చింది.పలాస జీడిపప్పునకు దశాబ్దాల చరిత్ర. ఉద్దానం ప్రాంతంలో ప్రధానంగా పండే పంట జీడి. పలాస, ఇచ్చాపురం, టెక్కలి, పాతపట్నం నియోజకవర్గాల్లో విస్తారంగా పండుతుంది జీడి. దాదాపు 24 వేల హెక్టార్లలో జీడి పంట సాగు చేస్తున్నారు. స్థిరమైన ఆదాయం ఈ పంట సొంతం.

# పాదయాత్రలే తారక మంత్రమా

**విజయవాడ, జూలై 12**

వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షు జగన్మోహన్ రెడ్డి మరోసారి పాదయాత్ర చేయాలని నిర్ణయించుకున్నారు. ఇటీవల కార్యకర్తల సమావేశంలో కూడా ఆయన ప్రకటించారు. ఇప్పుడు వైసీపీ ముఖ్య నేత పేర్ని నాని కూడా ఇదే ప్రకటన చేశారు. కృష్ణా జిల్లాలో జరిగిన పార్టీ సమావేశంలో రెండేళ్ల తర్వాత వైయస్ జగన్ పాదయాత్ర స్టార్ట్ అవుతుందిని.. రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి జగన్ గారు వస్తారు.. మీతో మాట్లాడతారని పేర్ని నాని తెలిపారు ప్లీనరీ తర్వాత జిల్లా మీటింగ్స్.. ఆ తర్వాత పాదయాత్ర ఉంటుందన్నారు. రాష్ట్రంలోని ప్రజలతో నేరుగా సంబంధం బలోపేతం చేయడం, యువతను సమీకరించడానికి జగన్ పాదయాత్ర చేయాలనుకుంటున్నారు.జగన్ ఈ పాదయాత్రను 2029 ఎన్నికలకు ముందు పార్టీని పునరుద్ధరించేందుకు ఒక వ్యూహంగా ఖరారు చేసుకున్నారు. ఈ పాదయాత్ర జిల్లా స్థాయి సమావేశాలు , ప్లీనరీ సమావేశం తర్వాత ప్రారంభమవుతుందని ఇప్పటికే ప్రకటించారు. గతంలో జగన్ ప్రజా సంకల్ప యాత్ర పేరుతో 2017 నుంచి 2019 వరకు 3,648 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. 341 రోజులలో 134 నియోజకవర్గాల గుండా పాదయాత్ర సాగింది. ఈ సారి పాదయాత్ర కూడా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ స్థాయిలో ప్రజలతో మాట్లాడుతూ సాగుతుందని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ఈ పాదయాత్ర రాష్ట్రంలోని అన్ని జిల్లాలను కవర్ చేస్తుందని, ప్రత్యేకించి రైతులు, మహిళలు, యువత, మరియు వెనుకబడిన వర్గాల సమస్యలపై దృష్టి సారిస్తుందని జగన్ చెబుతున్నారు. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో %ూా=జూ% 151 నుండి 11 సీట్లకు పడిపోయింది. జగన్ తన పార్టీని పునరుద్ధరించేందుకు ఈ పాదయాత్ర మాత్రమే మార్గంగా భావిస్తున్నారు. పాదయాత్రకు ముందు, జగన్ జిల్లా స్థాయి పర్యటనలు చేపడతారు. ఏపీ రాజకీయాల్లో పాదయాత్రలకు ఓ ప్రత్యేకమైన స్థానం ఉంది. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేయడం ద్వారా 2014లో అధికారంలోకి వచ్చారు. ఆ తర్వాత ప్రతి ఎన్నికకు ముందు ప్రతిపక్ష నేతలు పాదయాత్ర చేయ డం కామన్‌గా వస్తోంది. 2009లో చంద్రబాబు పాదయాత్ర చేయ లేదు కానీ.. బస్సు యాత్ర చేశారు. అయితే ఆ ఎన్నికల్లో టీడీపీ గెలవలేకపోయింది. 2014 ఎన్నికలకు ముందు చంద్రబాబు పాదయాత్ర చేశారు. ఆ సమయంలో జగన్మోహన్ రెడ్డి జైల్లో ఉన్నారు. జగన్ మోహన్ రెడ్డికి బదులుగా ఆయన సోదరి షర్మిల రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ పాదయాత్ర చేశారు. కానీ టీడీపీ విజయం సాధించింది. ఆ తర్వాత 2019 ఎన్నికల కోసం జగన్ పాదయాత్ర చేశారు. ఆయన ఘన విజయం సాధించారు. మళ్లీ 2024 ఎన్నికల కోసం టీడీపీ కోసం నారా లోకేష్ పాదయాత్ర చేశారు. టీడీపీ ఘన విజయం సాధించింది. అదే ట్రెండ్ ను కొనసాగిస్తూ.. రెండేళ్ల పాటు పాదయాత్ర చేయాలని జగన్ నిర్ణయించుకున్నారు.

# మొక్కుబడిగా జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం !

ఢిల్లీ వాతావరణ కాలుష్యంపై పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. కఠిన చర్యలకు ఉపక్రమించడం లేదు. గాలి కాలుష్యం తీవ్రంగా ఉన్నా కారణాలను గుర్తించి నివారణ చర్యలను పట్టించుకోవడం లేదు. ఇంతకన్నా దారుణం మరోటి కాదు. సుప్రం మొట్టికాయలు వేస్తున్నా పట్టింపు లేకుండా పోయింది. పాలకుల నిర్లక్ష్యానికి ఇంతకన్నా నిదర్శనం లేదు. మనది వ్యవసాయిక దేశం..వ్యవసాయమే మన ప్రధాన వనరు. మనకున్న భూమి, నీటి వసతులు ఎంతో విలువైనవి, సారవంతమైన నేలలు, సహజ జలవనరులు మనసొంతం. భారతదేశం అనాదినుంచి వ్యవసా యన్ని ఆధారంగా చేసుకుని ముందుకు సాగుతోంది. వ్యయసాయాన్ని నమ్ముకున్న మనం.. వ్యవసాయాధారిత రంగాలనే ఎంచుకోవాలి. మానవులను కబళించే..ఆరోగ్యాన్ని హరించే పరిశ్రమల జోలిక వెళ్లకుండా ప్రజలు చైతన్యం కావాలి. పరిశ్రమలను కొనితెచ్చుకుని అనారోగ్యం తో జీవించడం అసవరమా అని ఆలోచించాలి. విషతుల్య పరిశ్రమలకు వ్యతిరేకంగా పోరాడాలి.అవసరమైతే వాటిని మూసివేయిం చాలి. కేవలం వ్యవసాయంతో పాటు,అనుబంధ రంగాలకు మాత్రమే ప్రోత్సాహం ఇచ్చుకునేలా చూడాలి. లేకుంటే మన వనరులు కలుషితం కాగలవు. ఇప్పటికే మన నదులు కలుషితం అవుతున్నాయి. దేశంలో కాలుష్యం పెరగకుండా, కాలుష్యం కాకుండా చర్యలు తీసుకుంటే తప్ప మనుగడ సాధ్యం కాదు. అయితే మధ్యలో వచ్చిన పాలకులు కక్కుర్తిపడిన ఖర్మానికి ప్రజలు కష్టాలు, నష్టాలు అనుభవించాల్సి వస్తోంది. దేశ జనాభా పెరుగుతున్నా మనకు సరైన పౌష్టికాహారం నేటికీ అదండం లేదు. ఈ క్రమంలో మనమంతా చైతన్య వంతులం అయ్యి మన సహజ వనరులు కలుషితం కాకుండా కాపాడు కోవాల్సి ఉంది. కొండలుగుట్టలను కాపాడు కోవాలి. అడవుల ను రక్షించుకోవాలి. అడవులను, కొండలను నరకడం కూడా పర్యావరణ విధ్వంసం కిందకే వస్తుంది. కాకినాడ తీరంలో మడ అడవులను నరకడంతో ఎన్నో దుష్ఫలితాలు ఎదుర్కొంటున్నాం. మట్టి కలుషితం అయినా, నీరు కలిషితం అయినా మన జీవన మనుగడ ప్రశ్నార్థకం కాగలదు. అయితే ప్రభుత్వాలు ఇబ్బడిముబ్బడిగా కాలుష్యం వెదజల్లే పరిశ్రమలకు అనుమ తులు ఇవ్వడం వల్ల మన నీను, భూమి కలుషితం అవుతోంది. పర్యావరణ కాలుష్యం ఎక్కువై ప్రపంచ మానవాళి పలు అనారోగ్య సమస్యల వలయంలో చిక్కుకొవటమే కాకుండా మార్కెట్లో మానవ వనరుల కొరతకు దారి తీస్తుంది. పారిశ్రామిక వ్యర్థాలను ఇబ్బడి ముబ్బడిగా పడేయడం వల్ల సిరులు పండే నేల,జీవాధారమైన నీరు కాలుష్యమౌతుంది. వాహనాలు, పరిశ్రమలు వదిలే పొగగాలి కాలుష్యాన్ని తద్వారా ఉత్పన్నమయ్యే వేడి సమీప ప్రాంతాల జలాశయాల ఉష్ణోగ్రతను పెంచడం ద్వారా ఉష్ణ కాలుష్యాన్నీ పెంచుతోంది. ఈ విధంగా మనం చేస్తున్న అకృత్యాల వల్ల కార్బన్ ఉద్గారం ఎక్కువ కావడం తో వాయు కాలుష్యం ఏర్పడి వాతావరణంలో మార్పులు జరుగుతున్నాయి. వాయు కాలుష్యం వల్ల శ్వాస కోశ వ్యాధులు,వివిధ రకాల మెదడు, గుండె సమస్యలు పెరుగుతున్నాయి. వాయు కాలుష్యం పెరిగి తీవ్రమైన ఊపిరితి త్తుల వ్యాధులు, ఉబ్బసం, మెదడులో రక్తం గడ్డ కట్టడం, కంటిచూపు మందగించడం లాంటిరుగ్మతలు ఎక్కువ అవుతున్నా యని అనేక ఆరోగ్య

# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా టిడ్కో భవనాలు..

కాకినాడ, జూలై 12,

కాంద్రకోట గుర్తుంది కదా... గ్రామంలో అదృశ్య శక్తి తిరుగుతుందంటూ తీవ్ర అలజడి రేగడంతో నెల రోజుల పాటు ఆ గ్రామస్తులు కంటిమీద కునుకులేకుండా ఉన్నారు. అదిగో దెయ్యం అంటే ఇదిగో దెయ్యం అంటూ ఆగ్రామంలో తీవ్ర భయాందోళనల మధ్య ఎవ్వరిని కదిపినా భయపడుతూ దెయ్యం గురించి చెప్పిన వారే కనిపించారు. బోడసకుర్రు టిడ్కో భవనాల సముదాయం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా నిలుస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఫ్లాట్లు పొందిన వారిలో చాలా మందికి సొంత ఇళ్లు ఉన్నందున ఇక్కడకు వచ్చి నివాసం ఉండడం లేదని, అయితే వారు అద్దెలకు ఇవ్వడంతో కొంత మంది ఈ భవనాల్లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, అలాగే ఇక్కడ పలు దొంగతనాలు కూడా జరుగుతున్నాయని, రాత్రి వేళల్లో అపరిచిత వ్యక్తులు కూడా ఇక్కడకు వస్తున్నారని అంటున్నారు.

అయితే దెయ్యం తిరుగుతుందన్న పుకార్లు కొందరు సృష్టించినవా లేక నిజంగా అదృశ్య శక్తి తిరుగుతుందా అన్నది తేలాల్సి ఉంది. అక్కడ లక్షల రూపాయలు ఖర్చుచేసి యజ్ఞాలు చేశారు. జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు వచ్చి ఇవి అపోహ మాత్రమే అంటూ మూఢనమ్మకాలను నమ్మవద్దు అంటూ అవగాహన కల్పించారు.. అక్కడ సద్దుమనిగింది.. ఇప్పుడు అటువంటి పరిస్థితే ఓ గ్రామంలో నెలకొంటోంది. రాత్రి అయితే చాలు బయటకు వచ్చేందుకు చాలా భయపడిపోతున్నారు. బాబోయ్ దెయ్యం తిరుగుతుందంటూ బెంబేలెత్తిపోతున్నారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో వైనతేయకు ఆనుకుని ఉన్న గ్రామమే బోడసకుర్రు.. ఇది 216 జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న గ్రామం కాగా ఈ గ్రామంలో అమలాపురం పట్టణంలో ఇళ్లు లేని వారి కోసం 2016లో టిడ్కో భవనాలు నిర్మించింది అప్పటి ప్రభుత్వం.. ఈ భవనాలు నిర్మాణాలు పూర్తి అయిన లబ్ధిదారులకు ఇవ్వని క్రమంలో కోవిడ్ సమయంలో ఐసోలేషన్ వార్డులుగా ఈ భవనాలను ఆరోగ్యశాఖ ద్వారా వినియోగించారు. అప్పట్లో కోనసీమవ్యాప్తంగా కోవిడ్ బారిన పడి ఐసోలేషన్‌లో ఉండాల్సిన వారిని ఇక్కడికే తరలించి వారికి భోజన, వైద్య సదుపాయాలు కల్పించింది అప్పటి ప్రభుత్వం.. ఆ తరువాత వీటిని లబ్ధిదారులకు అందించింది. అప్పటి నుంచి ఈ టిడ్కో భవనాల్లో ఫ్లాట్‌లు దక్కించుకున్న వారు చాలా మంది అక్కడే నివాసం ఉంటున్నారు. ప్రస్తుతం ఇదో చిన్న గ్రామంగా ఉన్న పరిస్థితి కనిపిస్తోంది. ఇక్కడ దాదాపు 1000కుపైగా కుటుంబాలు నివసిస్తున్నాయి. అయితే గత కొన్ని రోజులుగా ఈ టిడ్కో భవనాల సముదాయంలో దెయ్యం తిరుగుతందన్న పుకార్లు షికార్లు చేస్తున్నాయి. రాత్రి అయితే చాలు ఒంటరిగా బయటకు వచ్చేందుకు తీవ్ర భయపడిపోతున్నారట. టిడ్కో భవనాల్లో దెయ్యం తిరుగుతుందన్న ప్రచారాన్ని అందులో నివసిస్తున్న వారే కొందరు కొట్టి పడేస్తున్నారు. తాము ఇక్కడే ఉంటున్నామని, అర్ధరాత్రిళ్లు ఇంటికి ఒంటరిగా వస్తున్న సందార్భలు చాలానే ఉంటాయని, అయితే అవేమీ ఇక్కడ కనిపించలేదన్నారు ఇక్కడే నివాసం ఉంటున్న బీఎస్పీ నాయకుడు వడ్డి వీరాస్వామి.. తాను ఇటీవలే అమావాస్య రోజున ఒంటరిగా ఈ ప్రాంతం అంతా కూడా తిరిగానని, అయితే తనకు దెయ్యం కనపడ్డది లేదన్నారు. దెయ్యం ఉంటే కొంతమందికి కనిపిస్తుందన్న వాదన నిజం అయ్యేలా తనకు కనిపించాలి కదా అంటూ ప్రశ్నిస్తున్నారు.. అయితే ఇక్కడే నివసిస్తున్న కొందరు అయితే రాత్రి వేళల్లో దెయ్యం అరుపులు వినిపిస్తున్నాయని, దెయ్యం తిరుగుతున్న ఆనవాళ్లు తమకు కనిపించాయని ధీమాగా చెబుతున్నారు..

# తూర్పు ఫ్యాన్ లో పదనిసలు...

**రాజమండ్రి, జూలై 12,**

మ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వైసీపీకి చాలా పట్టుంది అంటుంటారు. నాయకత్వపరంగా కూడా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో బలమైన నాయకులు ఉండడం, సీనియర్లు ఉండడం కూడా కలిసొచ్చే అంశం. అయితే ఈ బలమైన నాయకుల్లో ఇప్పుడు సఖ్యత కొరవడి పార్టీ కార్యక్రమాల్లోనే ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకునే పరిస్థితికి వచ్చారట. రాజమండ్రి నుంచి అమలాపురం వరకు ఇదే వరుస అంటున్నారు పరిశీలకులు. పైకి ఒకే వేదికపై కలిసికట్టుగా కూర్చున్నప్పటికీ ఒకరిని చూస్తే మరొకరికి విపరీతమైన చిరాకు కలుగుతోందని అంటున్నారు. ఆ కొద్ది సమయం ఓపిక పడుతున్నారట. ఇలా పార్టీలో ముఖ్య నాయకత్వం నుంచి ద్వితీయ శ్రేణి నాయకత్వం వరకు ఇదే తంతు అంటూ పార్టీలోనే అసహనం వ్యక్తం చేస్తున్నారు కొందరు. ఇలా అయితే ఎలా? పార్టీలోనే సఖ్యత లేదు. ఇక వచ్చే ఎన్నికల్లో ఎలా నెగ్గుకురాగలుగుతాం.? అంటూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారట..ఒకప్పటి కాంగ్రెస్ పార్టీలో రాజమండ్రి అనగానే వెంటనే గుర్తుకు వచ్చేది జక్కంపూడి రామ్మోహనరావు ఫ్యామిలీనే. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఆయనకు అంతటి ప్రాధాన్యతనిచ్చారు. ఆయన మరణానంతరం ఆయన సతీమణి జక్కంపూడి విజయలక్ష్మి, కుమారుడు రాజా ప్రత్యక్ష రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించారు. ఆ తరువాత వైసీపీలో వచ్చిన జక్కంపూడి కుటుంబం జగన్‌కు అత్యంత సన్నిహితులుగా మారారు. ఈ క్రమంలోనే 2019 ఎన్నికల్లో వైసీపీలోకి ఒక్కసారిగా ఎంట్రీ ఇచ్చిన మార్గాని భరత్ పార్టీలోకి వచ్చిందే తడవుగా రాజమండ్రి ఎంపీ సీటు దక్కించుకున్నారు. వైసీపీ గాలిలో ఎంపీగా గెలవడం జరిగిపోయింది. రాజకీయ సమీకరణాలతో జక్కంపూడి రాజాను రాజమండ్రి పక్కనే ఉన్నటువంటి రాజానగరం నియోజకవర్గానికి పంపించారు. రాజమండ్రి అర్బన్, రాజమండ్రి రూరల్ స్థానాలు టీడీపీ కైవసం చేసుకోవడంతో ఎంపీగా గెలిచిన మార్గాని భరత్‌కు కలిసొచ్చింది. రాజమండ్రిలో అధికార పార్టీ తరపున ఒక్క ఎంపీ భరత్ ఉండడంతో తిరుగులేని పరిస్థితి తలెత్తింది. దీంతో ఒకప్పుడు రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో తన అనుచరులకు అన్యాయం జరుగుతుందంటూ జక్కంపూడి రాజా, అతని సోదరుడు గణేష్ ఆరోపించడం, భరత్, జక్కంపూడి ఫ్యామిలీ మధ్య పూడ్చలేని అగాధం ఏర్పడింది. ఈ క్రమంలోనే ఒకరిపై ఒకరు ప్రెస్‌మీట్‌లు పెట్టుకుని మరీ ఆరోపణలు చేసుకున్నారు. ఎన్నికలకు ముందు రాజమండ్రి అర్బన్ నియోజకవర్గం భరత్‌కు అప్పగించడంతో ఈ వివాదం మరింత ముదిరింది. ఎన్నికల తరువాత కూడా ఒకే పార్టీలో ఉన్నా మార్గాని భరత్, జక్కంపూడి రాజా సోదరుల మధ్య మాటల యుద్ధం జరుగుతూనే ఉంది. మార్గాని భరత్‌పై జక్కంపూడి రాజా, అతని సోదరుడు గణేష్ పలు ఆరోపణలు చేయడం, అదే సమయంలో భరత్ కూడా జక్కంపూడి సోదరులపై ప్రత్యారోపణలు చేయడం జరుగుతోంది. రాజమండ్రి తరహాలోనే అంబేడ్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురంలోనూ వైసీపీలో అంతర్యుద్ధం తారాస్థాయికి చేరుతోంది. ఇటీవల జిల్లా స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం సందర్భంగా వైసీపీ సీనియర్ నేత బోత్స సత్యనారాయణ కోసం ఏర్పాటు చేసిన స్వాగత ఫ్లెక్సీలో మాజీ ఎంపీ చింతా అనురాధ ఫోటో వేయడంపై వైసీపీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డిపై ఒక్కసారిగా ఫైర్ అయ్యారు మాజీ మంత్రి పినిపే విశ్వరూప్. ఆమెకు ఏ ప్రోటోకాల్ ఉందని ఫోటో వేశారని ప్రశ్నించారు. దీనికి ఆయన కూడా గట్టిగానే సమాధానం ఇచ్చారు. ఆమె మాజీ ఎంపీ గనుక వేశానని చెప్పారు. అయితే అక్కడున్న కొంతమంది సర్ధిచెప్పడంతో వివాదం సద్దుమణిగింది. కానీ అంతుర్యుద్ధంఆగలేదు.ప్రస్తుతం మరింత ముదిరిందంటున్నారు. అమలాపురం పార్లమెంటు కన్వీనర్ బాధ్యతలు విశ్వరూప్‌కు అప్పగించింది అధిష్టానం. అసెంబ్లీ నియోజకవర్గ బాధ్యతలను ఆయన కుమారుడు శ్రీకాంత్‌కు అప్పగించింది. అయితే ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన గనుక జరిగితే అమలాపురం అసెంబ్లీ సీటు జనరల్ అయ్యే అవకాశాలు లేకపోలేదు. దీంతో వీరంతా అల్లవరం నియోజకవర్గానికి వెళ్లే పరిస్థితి ఉంటుంది. మాజీ ఎంపీ స్వస్థలం అల్లవరం కావడంతో విశ్వరూప్ కుటుంబానికి అనురాధ పోటీ అవుతుందన్న ఉద్దేశ్యంతోనే విశ్వరూప్ ఇలా వ్యవహరిస్తున్నారా..? అనురాధ కూడా అల్లవరం నియోజకవర్గంపై కన్నేసిన క్రమంలోనే వీరిద్దరి మధ్య అగాధం నెలకొందా..? అన్న అనుమానం కోనసీమ ప్రాంతంలో ఉంది. మొత్తం మీద అటు రాజమండ్రి, ఇటు అమలాపురంలో మాత్రం వైసీపీ ముఖ్యనేతల్లో మాటల మంటలు అంటుకుని తారాస్థాయికి చేరుకుంటున్నాయి.

# జిల్లాల ఫ్రీ బస్సులతో నష్టం రాదా..

**ఒంగోలు, జూలై 12,**

ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు పదిహేనో తేదీ నుంచి అమలు కానుంది. గత ఎన్నికలకు ముందు ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు కల్పిస్తామని కూటమి పార్టీ నేతలు ప్రజలకు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత ఉచిత బస్సుకు ముహూర్తం ఖరారయింది. అయితే ఉచిత బస్సు ప్రయాణం కేవలం జిల్లాలకు మాత్రమే పరిమితం చేయడంపై మహిళలు పెదవి విరుస్తున్నారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని బస్సు సర్వీసుల్లో అమలు చేస్తుంటే, ఏపీ ప్రభుత్వం మాత్రం కేవలం జిల్లాలకే పరిమితం చేయడం ఏంటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.. గతంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ కాదు. ం

గత ప్రభుత్వం ఇరవై ఆరు జిల్లాలుగా చేసింది. పది ఉమ్మడి జిల్లాలను ఇరవై ఆరు జిల్లాలుగా మార్చింది. ప్రస్తుతం అవే జిల్లాలు కొనసాగుతున్నాయి. మహిళలు ఉచితంగా బస్సులో ప్రయాణం చేయాలంటే ఉమ్మడి జిల్లాలోని తమ వాళ్లు ఉన్న ప్రాంతాలకు కూడా వెళ్లేందుకు వీలులేని పరిస్థితి నెలకొంది. జిల్లాలు కుదించడంతో విస్తీర్ణం కూడా తగ్గడంతో బస్సు ప్రయాణం చేసే వారి సంఖ్య కూడా తక్కువగా ఉంటుందని ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు. దీనివల్ల ఆర్టీసీకి కాని, ప్రభుత్వానికి కానీ పెద్దగా నష్టం ఉండదు. ఉదాహరణకు ప్రకాశం జిల్లాలోని అద్దంకి బాపట్ల జిల్లాలో ఉంది. కానీ అద్దంకి ప్రజలు ఎక్కువగా ఒంగోలు వస్తుంటారు. కానీ ఒంగోలుకు అద్దంకికి చెందిన మహిళలు రావాలంటే ఉచిత ప్రయాణం కుదరదు. అంటే ప్రభుత్వానికి కూడా పెద్దగా భారం అని పించదు. బస్సుల్లో కూడా తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో మాదిరిగా రద్దీ ఉండదు. బస్సుల సంఖ్య పెద్దగా పెంచాల్సిన పని కూడా ఉండదు. ఎందుకంటే పని ఉంటేనే మహిళలు బస్సుల్లో ప్రయాణిస్తారు. ఒకవేళ జిల్లా దాటి ప్రయాణించాలంటే ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఇక ఆటో కార్మికుల నుంచికూడా ప్రభుత్వానికి అసంతృప్తి పెద్దగా ఎదురు కాదు. ఎక్కువగా జిల్లాల్లో గ్రామాల మధ్య ఎక్కువగా షేరింగ్ ఆటోలు తిరుగుతుంటాయి. కానీ జిల్లాలో అయితే పరవాలేదు. కానీ ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఆర్టీసీ బస్సు అయినా ఒకటే..ఆటో అయినా ఒకటేనన్న ధోరణి ఆటోమేటిక్ గా కనపడుతుంది. మొత్తం మీద ఉచిత బస్సు పెద్దగా భారం లేకుండా ప్రయాణం సాగిస్తుందని అనుకోవాలి.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101